Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, డిసెంబర్ 14, 2024 | సంపుటి - 20 | సంచిక 75 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



విలేకరులు కావలెను



అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


## భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి

### రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



న్యూఢిల్లీ : భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక దిక్సూచి అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారంభమైంది. 2లో

## శభాష్ గుకేశ్...

### కల నిజమైంది!

### ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ సాధించిన అతి పిన్న వయస్కుడు



చెన్నైకి చెందిన పద్దెనిమిదేళ్ల గుకేశ్ దొమ్మరాజు ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ సాధించిన అతి పిన్న వయస్కుడిగా అవతరించాడు. దొమ్మరాజు ఇప్పుడు ప్రపంచ చెస్ కింగ్. సింగపూర్ లో జరిగిన టోర్నీలో హోరాహోరీగా సాగిన 14వ రౌండ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. గుకేశ్ మొత్తంగా 7.5 పాయింట్లతో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. 2లో

## జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

### నీట్ పీజీ 2025 పరీక్ష తేదీ ప్రకటన

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీ పరీక్ష 2025 తేదీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించింది. 2లో

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

## మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు

- మధ్యాహ్నం అరెస్టు చేసిన చిక్కడపల్లి పోలీసులు
- 14రోజుల రిమాండ్ విధించిన నాంపెల్లి కోర్టు
- గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు
- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్
- సోమవారం విచారిస్తామన్న హైకోర్టు
- పుష్ప అరెస్ట్‌పై పిటిషనర్ ఆందోళన
- కేసు ఉపసంహరించుకుంటానని వీడియో విడుదల



**సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంలో రోజంతా హైడ్రామా నడిచింది. ఆయనను అరెస్ట్ చేయడం, చంచల్‌గూడ జైలుకు తరలించడం, వెంటనే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం వంటివన్నీ చకచకా సాగిపోయాయి. అరెస్ట్ చేసి జైలుకు తరలించిన అనంతరం తెలంగాణ హైకోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట లభించింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆయన అరెస్టయిన క్రమంలో అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.**

హైదరాబాద్ : అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు.. మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసరం కాదని.. సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయినందున బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.'అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్తారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారు.

మిగతా 2లో

## చట్టం తనపని తాను చేసుకు పోతుంది

### అల్లు అరెస్ట్ విషయం తన ప్రమేయం లేదు

### మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ : టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసిన ఘటన సంచలనంగా మారింది. అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పంది ంచారు. ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుం దన్నారు. ఇందులో తన జోక్యం ఏమీ ఉండ దని.. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. 2లో

## బంగ్లాలో హిందువుల ఊచకోతపై మౌనమా?

### ఆలయాల విధ్వంసం జరుగుతున్న పట్టింపేది

### వాటిపై ప్రధాని నోరుమెదపరేం: ఉద్దవ్ థాక్రే



ముంబయి : బంగ్లాదేశ్‌లోని హిందువుల రక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యల గురించి ప్రధాని పార్ల మెంటుకు తెలియ జేయాలని శివసేన (యూబీటీ) అధ్య క్షుడు, మాజీ సీఎం ఉద్ధవ్ థాక్రే కోరారు. బంగ్లాలో ఘోరం జరుగు తున్నా చర్యలు ఏవని అన్నారు. 2లో

## చేసే పనులన్నీ చేసి అధికారులను బలపశువు చేస్తున్నారు

### రేవంత్‌రెడ్డి నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయింది

### రైతులంటే కాంగ్రెస్ గౌరవం లేదు

### మాజీ మంత్రి కేటీఆర్




## రైతులకు ఆర్బీఐ శుభవార్త

### రైతులకిచ్చే రుణ పరిమితి పెంపు

### రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షల పరిమితిని పెంపు

### ఉత్తర్వులు జారీచేసిన ఆర్బీఐ




**రైతులకు ఆర్బీఐ శుభవార్త తెలిపింది. వ్యవసాయ అవసరాలకు, పంటల సాగుకు ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకులు ఇవ్వాల్సిన గరిష్ఠ రుణ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది.**

న్యూఢిల్లీ : వచ్చే నెల ఒకటిలోగా ఈ ఆదేశాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమల్లోకి తీసుకురావాలని ఆదేశించింది. రుణ పరిమితి పెంచినట్లు రైతులందరికీ తెలిసేలా అన్ని మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపింది.వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేవారికి కూడా ఈ పెంపుదల వర్తిస్తుందని పేర్కొంది. పంటల సాగుకు రైతులు పెడుతున్న వ్యయం, ద్రవ్యోల్బణం పెరుగుదలను పరిశీలిస్తూ ఆర్బీఐ ఈ పరిమితిని పెంచుతూ వస్తోంది. 2004లో ఈ రుణం పరిమితి కేవలం రూ.10వేలే ఉంది. 20ఏళ్ల వ్యవధిలో రైతులకు పంట సాగు ఖర్చులు 20 రేట్లు పెరిగినట్లు అర్థమవుతుందని సీనియర్ బ్యాంకు ఉన్నాతాధికారి ఒకరు ఈటీవీ భారత్‌కు తెలిపారు. 2లో

## తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

### తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది.

మిగతా 2లో

## రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

### ఎందరో మహానుభావుల అనుభవసారం

### నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు

### లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరపున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్‌ఎస్‌ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్య్ర పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు' అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార

మిగతా 2లో

# భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు.

# శభాష్ గుకేశ్...

ఇప్పుడు దేశం మొత్తం ఈ కుర్రాడి గురించే మాట్లాడుకుంటోంది. గుకేశ్‌కి ఇది తొలి ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్. గెలిస్తే ఏం చేస్తారని సింగపూర్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నకు.. 'నాకు తెలియదు, ముందుగా సంతోషిస్తాను' అని బదులిచ్చారు గుకేశ్ .మరోవైపు, ఢిల్లీ నుంచి గల్లీ వరకు గుకేశ్‌పై అభినందనల వర్షం కురుస్తోంది. ఆయన సాధించిన విజయం చారిత్రకం, అసాధారణం అన్నారు ప్రధాని మోడీ. అతను దేశం గర్వపడేలా చేశాడని.. ఈ విజయం చెస్‌లో శక్తిమంతమైన దేశంగా భారత ముద్రను చాటిందని అభినందించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. అతిపిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకోవడం ద్వారా దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించారు. ఆయన తెలుగువాడు కావడం గర్వకారణం. 18 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన తొలివ్యక్తిగా గుకేశ్ నిలిచారు. అతడి ఘనతను యావత్తు దేశం ఆస్వాదిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని అందుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షిచారు. ఇంకా ఈ జాబితాలో అనేక మంది ప్రముఖులు ఉన్నారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, మాజీ సీఎం జగన్ గుకేశ్ కు అభినందనలు తెలిపారు. గుకేశ్ తండ్రి పేరు రజనీకాంత్, ఈఎన్‌టీ సర్జన్‌గా పనిచేసేవారు. కుమారుడికి చెస్‌పై ఉన్న ఆసక్తిని గమనించిన రజనీకాంత్ 2017లో వైద్య వృత్తిని విడిచిపెట్టారు. గుకేశ్ తల్లి డాక్టర్ పద్మకుమారి మద్రాసు మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్. గుకేశ్ కుటుంబంలో మార్గనిర్దేశర చేయడానికి లేదా ఇన్‌స్పైర్ చేయడానికి చెస్ ప్లేయర్స్ ఎవరూ లేరు, అయినా కూడా ఆటపై అతనికున్న అభిరుచి ఇంత దూరం తీసుకువచ్చింది. మొదటగా ఇంట్లో వారితో చెస్ ఆడటం ప్రారంభించారు గుకేశ్ . అక్కడే బేసిక్స్ నేర్చుకున్నారు. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను గెలుచుకున్నారు. పని ముగించుకొని తండ్రి స్కూలుకు వచ్చేంత వరకు ఖాళీగా ఉండకూడదని పాఠశాల తర్వాత చెస్ ప్రాక్టీస్ సెషన్ కోసం పేరు నమోదు చేసుకున్నారు గుకేశ్ . అతని ప్రతిభను గుర్తించిన కోచ్ అతనికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అతనికి తల్లిదండ్రులు, పాఠశాల నుంచి మద్దతు లభించింది. స్థానిక టోర్నమెంట్లలో పాల్గొనడం ప్రారంభించారు. బహుమతులు గెలుచుకున్నారు.. 2015లో గోవాలో జరిగిన నేషనల్ స్కూల్స్ చాంపియన్‌షిప్‌ను గెలుపొందిన గుకేశ్, ఆ తర్వాత రెండేళ్లపాటు టైటిల్‌ను నిలబెట్టుకున్నారు. 2019 జనవరిలో అతను గ్రాండ్‌మాస్టర్ గౌరవం పొందాడు. భారత్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కుడు గుకేశ్ . చెస్ ర్యాంకింగ్స్‌లో ఇండియా నుంచి రెండో స్థానంలో ప్రపంచవ్యాప్తంగా ఐదో స్థానంలో ఉన్న గుకేశ్, ఎలో ర్యాంకింగ్స్‌లో 2,750 పాయింట్లను అధిగమించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. గుకేశ్ 2016లో కామన్వెల్త్ చెస్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించాడు. స్పెయిన్‌లో 2018 అండర్-12 ప్రపంచ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు. 2021లో గుకేశ్ యూరోపియన్ చెస్ క్లబ్ కప్‌లో స్వర్ణం సాధించాడు, అక్కడ అతను మాగ్నస్ కార్ల్‌సెన్‌తో పోటీ పడ్డాడు. ఫ్రాన్స్‌లో కేన్స్ ఓపెన్ 2020, నార్వేజియన్ మాస్టర్స్ 2021, స్పెయిన్‌లో మెనోర్కా ఓపెన్ 2022, ఎలైట్ నార్వే గేమ్స్ 2023తో సహా 10 ఓపెన్ టైటిళ్లను గెలుచుకున్నాడు గుకేశ్.

# బంగ్లాలో హిందువుల ఊచకోతపై మౌనమా?

ఒక్క ఫోన్ కాల్‌తో రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉన్న ప్రధాని.. బంగ్లాదేశ్‌లో హింసను మాత్రం ఆపలేరా?' అని ఉద్ధవ్ ఠాక్రే ప్రశ్నించారు. ముంబయిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భాజపా పాటించే హిందుత్వం కేవలం ఓట్ల కోసం మాత్రమేనని మండిపడ్డారు.'బంగ్లాదేశ్ లో హిందువులు అణచివేతకు గురవుతున్నారు. ఇస్కాన్ కార్యాలయాలను తగలబెట్టారు. అయినా ప్రధాని మోదీ మౌనంగానే ఉన్నారు. బంగ్లాలో జరుగుతున్న ఘటనలకు వ్యతిరేకంగా నిలబడాలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులందరి తరఫున మోదీని అభ్యర్థిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఐక్యత గురించి మన దేశంలో ప్రసంగాలు చేయడంతో ఉపయోగం లేదని.. భారతీయులను హింసకు గురి చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ప్రపంచ దేశాలను చుట్టివచ్చే కార్యక్రమాలలో బిజీగా ఉండడం వల్ల ఆయనకు ఎంపీలను కలిసే సమయం కూడా ఉండట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ తరచుగా విదేశీ పర్యటనలకు వెళ్తుండడం వల్ల ఆయనకు మణిపుర్ అల్లర్లు, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింస గురించి తెలిసి ఉండకపోవచ్చని అన్నారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో సురక్షితంగా ఉన్నారని.. మరి ఆ దేశంలో కష్టాలు పడుతున్న హిందువుల సంగతి ఏంటని ప్రధానిని ప్రశ్నించారు.

# తెలంగాణ తల్లి రూపాన్ని ఏలా మార్చుతారు

### తెలంగాణ తల్లిపై సీఎం గెజిట్ ఇవ్వడం దారుణం : కవిత

హైదరాబాద్ : తెలంగాణ తల్లి రూపాన్ని ఎలా మారుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమంలో స్ఫూర్తి నింపిన రూపాన్ని విగ్రహంగా మలుచుకున్నామని చెప్పారు. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి సర్కార్ గెజిట్ ఇవ్వడం దారణమన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం కూడా భరతమాత విగ్రహంపై గెజిట్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి విగ్రహాలు పెట్టుకున్నామని, జీవో ఇస్తేనే వారి విగ్రహాలు పెడతామా అని ప్రశ్నించారు. ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి జీవో ఇచ్చారన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రయోజనాలే ముఖ్యమని, ప్రజలు కాదన్నారు. ఆ పార్టీది తెలంగాణ వాదం కాదని, కాంగ్రెస్ వాదమని విమర్శించారు. మీరు ముమ్మాటికీ కాంగ్రెస్ వాదులే తప్ప తెలంగాణ వాదులు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వాళ్లకు ఓట్లు ఉన్నప్పుడే తెలంగాణ ప్రజలు గుర్తుకు వస్తారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకుని ప్రశ్నిస్తున్నారని, ఇందిరాగాంధీ, సోనియా, రాహుల్ కూడా బతుకమ్మ ఆడారన్నారు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించామని చెప్పారు. జీవో కూడా విడుదల చేశామని గుర్తుచేశారు. ఎన్ని కేసులు పెట్టినా ఊరూరా తెలంగాణ తల్లిని నిలుపుకుంటామన్నారు. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. బతుకమ్మని అవమానించేలా మాట్లాడిన మంత్రులపై ఏం చర్యలు తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మని తొలగించి చెయ్యిగుర్తు పెట్టారని ఆరోపించారు.

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారు' అని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మధ్యాహ్నం అడగ్గానే లంచ్ మోషన్‌కు అనుమతివ్వడం తప్పుడు సంకేతం ఇస్తుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చా? లేదా? అనే అంశంపై వాదించాలని ఈ సందర్భంగా హైకోర్టు పీపీకి సూచించింది. థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్‌లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. అల్లు అర్జున్ భద్రత సిబ్బంది తోయడంతోనే తొక్కిసలాట జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుడి భార్య మరణించింది. కుమారుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని పీపీ కోర్టుకు వివరించారు. అందుకే అల్లు అర్జున్‌కు ఎలాంటి ఊరట ఇవ్వొద్దని పీపీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ఎఫ్ఐఆర్‌ను పూర్తిగా కొట్టివేయాలని పిటిషన్ వేశాం. పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే అరెస్టు చేశారు. అందువల్ల ఈ పిటిషన్ ద్వారానే మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. అర్ణబ్ గోస్వామి, మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో బాంబే కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించడంతో వాటి ఆధారంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్ కు రూ.50వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కేసు దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌ను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును సంప్రదించాలని సూచించింది. అంతకుముందు తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కి బిగ్‌షాక్ తగలింది. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు తరలించాలని నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. బన్నీ రావటం వల్లే తొక్కిసలాట ఘటన జరిగిందనీ, అందుకే ఆయన్ను అరెస్టుచేశామని పోలీసులు కోర్టుకు నివేదించారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి అర్జునకి రిమాండ్ విధించారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం నాడు ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. పుష్ప-2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. అరెస్టు చేయడానికి తన ఇంటికి వచ్చిన పోలీసులకు అల్లు అర్జున్ సహకరించి స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటికే సంధ్య థియేటర్ యజమానితోపాటు అక్కడ సెక్యూరిటీ వారిని కూడా పోలీసులు అరెస్ట్‌చేశారు. వైద్య పరీక్షల కోసం అల్లు అర్జున్ ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుకెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు ముగిశాయి. అనంతరం ఆయన్ను పోలీసులు నాంపల్లి క్రిమినల్ కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, కొవిడ్-19 టెస్ట్ కూడా చేసినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు. అన్ని పరీక్షల్లో ఆయనకు సాధారణ ఫలితాలు వచ్చాయని వెల్లడించారు. ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించామని, భద్రతా కారణాల రీత్యా ఆయనను సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ను నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. అరెస్ట్ అంశంలో చట్టప్రకారం ముందుకెళ్తున్నామని పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షల సందర్భంగా గాంధీ ఆస్పత్రికి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు ఆయన అభిమానులు, రోగులకు సహాయంగా వచ్చిన వారి బంధువులు ఎగబడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ కనిపించారు. ఆస్పత్రి సిబ్బంది కూడా అల్లు అర్జున్‌ను ఫొటోలు తీసేందుకు ఆసక్తి చూపారు. అనంతరం నాంపల్లి కోర్టుకు హాజరుపర్చారు. అల్లు అర్జున్‌పై పలు సెక్షన్లలో కేసు నమోదైంది. దీంతో ఆయన తరపు న్యాయవాది హైకోర్టుని ఆశ్రయించారు. పుష్ప 2 ప్రీమియర్ షోలు ఈనెల 4న రాత్రి 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్ వద్దకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. సరిగ్గా అదే సమయంలో అల్లు అర్జున్ తన సతీమణి స్నేహతో కలిసి థియేటర్‌కు వచ్చారు. థియేటర్ యాజమాన్యం ముందస్తుగా ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేదు. ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఎలాంటి సెక్యూరిటీ ఏర్పాట్లు చేయలేదు. కాగా, బన్నీ రాకతో అక్కడ ఒక్కసారిగా సంభవించిన తొక్కిసలాటలో రేవతి (36) అనే మహిళ అక్కడికక్కడే మరణించగా, ఆమె కుమారుడు శ్రీతేజ గాయపడి, ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. ఇదిలావుంటే థియేటర్ వద్ద సంభవించిన తొక్కిసలాటకు గానీ, రేవతి మృతికి గానీ అల్లు అర్జున్‌కు సంబంధం లేదనీ, మృతురాలి భర్త భాస్కర్ మీడియాకు వెల్లడించారు. తమ కేసును ఉపసంహరించుకుంటున్నట్లుగా ప్రకటించారు. అయితే, కేసు నమోదుచేసి అరెస్ట్ చేశామని హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడించారు. అయితే ఈ కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కోరుతూ బన్ని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆయన్ను అదుపులోకి తీసుకున్న కొద్దిసేపటికే అల్లు అర్జున్ తరఫు న్యాయవాది దీనిని అత్యవసర పిటిషన్‌గా విచారించాలని న్యాయస్థానాన్ని కోరారు. 'అత్యవసర పిటిషన్‌ను ఉదయం 10.30 గంటలకే మెన్షన్ చేయాలి కదా' అని ఈ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. బుధవారం రోజు పిటిషన్ ఫైల్ చేశామని, క్వాష్ పిటిషన్‌ను వేసినట్లు పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను సోమవారం విచారిస్తామని చెప్పింది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా లంచ్ మోషన్ పిటిషన్‌గా స్వీకరించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. బుధవారం పిటిషన్ దాఖలు చేసి, నెంబర్ అయినా.. కోర్టు సిబ్బంది బిజీగా ఉండడం వల్ల లిస్టులోకి రాకపోయి ఉండొచ్చని వివరించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు లంచ్ మోషన్ పిటిషన్ విచారించాలనడం సరైనది కాదని ఈ సందర్భంగా ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. సోమవారం వరకూ ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్‌రెడ్డి కోర్టును కోరారు. అయితే, పోలీసుల నుంచి వివరాలు సేకరించిన తర్వాతే కోర్టుకు సమాచారం ఇస్తానని ప్రభుత్వ న్యాయవాది.. న్యాయస్థానానికి తెలిపారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. దీంతో న్యాయస్థానం బన్ని పిటిషన్‌పై విచారణను సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసింది. ఇదిలావుంటే సినీ నటుడు అల్లు అర్జున్‌పై నమోదైన కేసు మరో మలుపు తిరిగింది. తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన రేవతి భర్త భాస్కర్ స్పందించారు. ఈ కేసును విత్ డ్రా చేసుకుంటానని తెలిపారు. అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని కోరారు. ఈ ఘటనతో ఆయనకు సంబంధం లేదని పేర్కొన్నారు. 'నా కుమారుడు 'పుష్ప 2' సినిమా చూస్తానంటే సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లా. ఇందులో అల్లు అర్జున్ తప్పేం లేదు. ఆయన్ను అరెస్టు చేయనున్నట్టు పోలీసులు నాకు సమాచారం ఇవ్వలేదు. ఆస్పత్రిలో ఉన్న నేను ఫోన్‌లో అరెస్టు వార్త చూశా. కేసు విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నా' అని భాస్కర్ ఓ వీడియోలో పేర్కొన్నారు.

# చట్టం తనపని తాను చేసుకు పోతుంది

చట్టపరమైన పక్రియ జరుగుతుందన్నారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని.. మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులు ఉన్నాయన్నారు. ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా వచ్చారు. ఆ సమయంలోనే ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో రేవతి అనే మహిళ మృతి చెందింది.ఆమె కుమారుడు గాయాలకు గురయ్యాడు. ఘటనలో మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్టు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. రేవతి మృతిపై అల్లు అర్జున్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేయడంతో పాటు ఆమె కుటుంబానికి రూ.25లక్షల సాయం ప్రకటించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ క్రమంలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు అనంతరం గాంధీ ఆసుపత్రిలో పరీక్షలు చేశారు. ఆ తర్వాత ఆయనను కోర్టులో హాజరుపరుచనున్నారు. మరో వైపు పుష్ప స్టార్ తరఫు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.

# చేసే పనులన్నీ చేసి అధికారులను బలపశువు చేస్తున్నారు

హైదరాబాద్ : రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని, అందుకే దాడులు, అక్రమ అరెస్టు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గుండెనొప్పి వచ్చింది. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గుండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉదయం హీర్యానాయక్ గుండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు' అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్ర్య పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేడ్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే 'సురక్షా కవచం'లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు' అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

# రైతులకు ఆర్బీఐ శుభవార్త

సాధారణంగా భూ యజమానులు పంట సాగుచేసినా సాగుచేయకున్నా బ్యాంకుల నుంచి పంటరుణం తీసుకుంటున్నారన్నారు. ఇందుకు ఎలాంటి పూచీకత్తును బ్యాంకులు తీసుకోవద్దని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయినప్పటికీ కొన్ని బ్యాంకులు పాస్? పుస్తకాలను పూచీకత్తు కింద పెట్టుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 30శాతానికి పైగా భూములను యజమానులు కౌలుకు ఇస్తున్నారు. కౌలుదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఉండవనే కారణంగా బ్యాంకులు వారికి పంటరుణాలు ఇవ్వడం లేదు. కౌలు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పూచీకత్తు అడగకుండానే పంటల సాగుకు రుణం ఇవ్వాలని ఆర్బీఐ ఎప్పటికప్పుడు ఇలా ఆదేశాలిస్తున్న చాలా బ్యాంకులు ఈ విషయాన్ని అమలు చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తాకట్టు లేకుండా కౌలు రైతులకు పంటరుణాలు అందక, ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ఆర్థికభారంతో నలిగిపోతున్నారని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఈటీవీ భారత్‌తో అన్నారు. వారికి కూడా పూచీకత్తు లేకుండా పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకులను కోరినట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మాదిరిగా ఎంతమందికి రుణాలు ఇచ్చారని కమిషన్‌కు వివరాలు అందజేయాలని బ్యాంకులను కోరినట్లు వివరించారు. భూమి ఉన్నా లేకున్నా వ్యవసాయ సంబంధ వ్యాపారం చేయాలి అనుకుంటే లేదా అగ్రి క్లినిక్ ఏర్పాటు చేయదలుచుకుంటే తాకట్టు లేకుండా రూ.5లక్షల వరకూ లోన్ ఇవ్వాలని 2004 మే 18న రిజర్వ్? బ్యాంకు ఆదేశాలిచ్చింది. అగ్రి క్లినిక్ అంటే పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలను రైతులకు ఇవ్వడమేకాకుండా వ్యవసాయనికి అవసరమైన అధునాతన సామగ్రిని విక్రయించడానికి నిరుద్యోగులు ఏర్పాటు చేసుకునే వ్యవసాయ సేవా సంస్థ. ఇలాంటి సేవా సంస్థలు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నాయి. నిరుద్యోగులు అటు రైతులకు సేవలందిస్తూ ఇటు స్వయం ఉపాధి పొందుతున్నారు. తెలంగాణలో బ్యాంకులు పూచీకత్తు లేకుండా ఈ రుణాలను ఇవ్వకపోవడం వల్ల వీటిని ఏర్పాటు చేయడం నిరుద్యోగులకు సాధ్యపడటం లేదని అధికారులు తెలిపారు.

# జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

వచ్చే ఏడాది జూన్ 15వ తేదీన నీట్ పీజీ 2025 పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ పరీక్షకు హాజరుకావాలనుకునే వారు వచ్చే ఏడాది జులై 31వ తేదీ నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఎన్‌బీఈ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 52 వేల పీజీ సీట్లు ఉన్నాయి. వీటి కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీపడుతున్నారు. మరోవైపు మెడికల్ విద్యా సంస్థల్లో జడలు విప్పుకొన్ని విలయతాండవం చేస్తున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, 2021లో జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని దేశంలోని అన్ని వైద్య కళాశాలలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదేశించింది. సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ 2024 పరీక్ష నేడు జరగనుంది. ఇప్పటికే ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి సీబీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వెబ్‌సైట్‌లో అడ్మిట్‌కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి అడ్మిట్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీట్ పరీక్షను ఓఎమ్మార్ ఆధారితంగా నిర్వహించనున్నారు. కాగా సీటెట్ పరీక్ష ప్రతి యేట రెండుసార్లు జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి నిర్వహిస్తారు. రెండో పేపర్? ఆరు నుంచి తొమ్మిదో తరగతులకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్?స్కోర్‌ఖు లైఫ్?లాంగ్ వ్యాలిడిటీ ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 20 ప్రధాన భాషల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలకు తప్పనిసరి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది మంది సీటెట్ పరీక్షకు హాజరవుతుంటారు.

# జేయన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర కమిటీ ప్రకటన



**కూకట్ పల్లి డిసెంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** జేయన్టీయుహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా మొదటి కాన్ఫరెన్స్ ను శుక్రవారం 'ప్యారడైజ్ బ్యాంకెట్ హాలు' లో నిర్వహించారు. ఈ సందర్భంగా జేయన్టీయుహెచ్ జేఏసి కమిటీ అధ్యక్షుడు ఆదిమల్ల పవన్ కుమార్ సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ మురళిధరైశన్, డా. విజయ్ మోహన్ రావులు హాజరై విద్యార్థులకు ఆర్గనైజేషన్, నిర్మాణ నైపుణ్యం, యూనివర్సిటీ లో విద్యార్థుల నాయకత్వ లక్షణాలు అనే అంశాల పై దిశానిర్దేశాన్నిస్తూ సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. అనంతరం జేయన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర కమిటీనీ ప్రకటించారు. గౌరన అధ్యక్షులుగా ప్రొఫెసర్ మురళీధర్శన్, చీఫ్ అడ్వైజర్ గా డా.విజయ్ మోహన్ రావు, చైర్మన్ గా బొట్ల బిక్షపతి, వైస్ చైర్మన్ గా అంబటి తేజ, ప్రసిడెంట్ గా బల్గర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దాస్యం విక్రాంత్, జనరల్ సెక్రటరీ గా కె. దిలీప్, ఉపాధ్యక్షులు గా పి. సుకుమార్ రెడ్డి, టి.తేజ, ఎ. రాజుకుమార్, వి. సంజయ్ సోషల్ మీడియా ఇంచార్జ్ గా కె. సాయిభరవి, సెక్రటరీలు గా యు. శ్రావణ్, ఆర్. శివాజీ, జాయింట్ సెక్రటరీలు గా కె. శ్రీకాంత్, టి.నయాన్ సింహా ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా ఆర్. రాములు, వి. ప్రణవ్, సాయిశరత్, ఆల్యూని ట్రస్టీ డి. స్వరూప్ రాజా, మెంబెర్స్ గా యం.డి ముజాఖ్, యం. యశ్వంత్, లీగల్ అడ్వైజరీలు గా డి. శ్రీకాంత్, చైతన్య యాదవ్ లు, సలహాదారులు గా గంధం రాములు డా. రాజేష్ ఖన్నా, బి. సిద్దార్థ్, డి. శ్రీనివాస్ నాయక్, డా. కె. రవీందర్, పి.వై రమేష్, అయినేని సంతోష్ లను ప్రకటించారు. అనంతరం చైర్మన్ బొట్ల బిక్షపతి మాట్లాడుతూ రెండవసారి తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం పేరు ప్రతిష్టలను కాపాడుతూ, విద్యార్థుల సమస్యల పై అనునిత్యం పోరాడుతూ, అందరికీ చేదోడువాదోడుగా ఉంటూ, విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం కోసం కావలసిన అధునాతన సదుపాయాలు, యూనివర్సిటీ, అనుబంధ యూనివర్సిటీల్లో, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో మౌలిక సదుపాయాల రూపకల్పనలో, గుణాత్మకమైన విద్యను పొందడానికి కమిటీ సభ్యుల ప్రోత్సాహంతో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.






కార్యక్రమంలో జేయన్టీయుహెచ్ జేఏసీ యూనివర్సిటీ కమిటీ నేతలు, సంఘం సభ్యులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

## - అలరించిన సైన్స్ ఫెయిర్ - రామగుండం, ఎన్టిపిసి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







**పెద్దపల్లి , డిసెంబర్ 13 ( ది క్రైమ్ న్యూస్ ):** ప్రభుత్వ పాఠశాలలో చదివి పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ఎన్టిపిసి లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్ లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారం భోజనంగా అందించాలని, ఎటువంటి పొరపాట్లు జరగడానికి వెళ్లలేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన వినోదం ఉండాలని, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, పర్యాటక ప్రాంతాల చదవాల్సిన వంటి కార్యక్రమాలను ప్లాన్ చేయడం చాలా మంచిదని కలెక్టర్ తెలిపారు. అనంతరం రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ , విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 13:** కమాన్ పూర్, రొంపి కుంట సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏ ఈ నాలా అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు ఈ రెండు సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతుల దృశ్య విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. దీంతో మండల కేంద్రంతో పాటు జూలపల్లి, గుండారం నాగారం రొంపి కుంట పేరా పల్లి గుండారం పెంచికల పేట సిద్ది పల్లె లింగాల రాజాపూర్ గ్రామాల్లో విద్యుత్ 2 గంటలపాటు నిలిచిపోతుందని దీనికిగాను వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మున్సిపల్ సిబ్బందిని అడ్డుకున్న పోలీసులు

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ ప్లాజా వద్ద కరీంనగర్ మునిసిపల్ సిబ్బంది తమ బాధను అధికారులకు తెలిపేందుకు హైదరాబాద్ లోని మెప్మా కార్యాలయానికి వెళుతున్న క్రమంలో ఎల్ఎండి పోలీసులు అడ్డుకున్నారు. గత ఐదు నెలల నుంచి సరైన జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మున్సిపల్ సిబ్బంది ఆవేదన వ్యక్తంచేస్తూ వేతనాలను పెంచి,164 జీవో రద్దు చేసి, న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు.



## కమిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి డిసెంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, వీలైనంత త్వరగా పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోక తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి డిసెంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఆశానగర్ కాలనీకి చెందిన జి.ఎచ్.ఎం.సి పారిశుధ్య కార్మికురాలు ఎస్.లక్ష్మమ్మ(64) అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయంఅందించారు. ధాతి రమేష్, సూరిబాబు, ఎం.శ్రీనివాస్, లక్ష్మణ్, సత్యనారాయణ, క్రాంతి లాల్ తదితరులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి





**ముత్తారం.డిసెంబర్.13.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేయాలని కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు.ఈ పథకం కింద అర్హులైన వారికి ప్రభుత్వం ఐదు లక్షలను అందజేస్తుందని తెలిపారు. అనంతరం ఎంపీడీవో సురేష్ మండల కేంద్రంలో కార్యదర్శి నరేష్‌తో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఎంపీవో గోవర్ధన్,మండల పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా పొందిన ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు




**ముత్తారం.డిసెంబర్.13.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల భాష బోధన పై ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు పర్యవేక్షణలో నుండి డాక్టరేట్ పట్టా పొందారు.ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి,ఉపాధ్యాయుల బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంపాదకీయం

## ప్రార్థనా స్థలాల చట్టంపై పదే పదే చర్చ ఎందుకు?

భారతదేశం లౌకిక దేశం. పౌరులు స్వేచ్ఛగా తమ మతాలను ఆచరించవచ్చు. మత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడటం ప్రభుత్వాల విధి. అలాగే మతం ప్రాతిపదికన ప్రభుత్వాలు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఇక, మత స్వేచ్ఛకు సంబంధించిన ఎన్నో చట్టాలు ఉన్నాయి. వాటిలో ప్రముఖమైనది ప్రార్థనా స్థలాల చట్టం. 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు అస్థిత్వంలో ఉన్న మతపరమైన కట్టడాలు. వాటి గుర్తింపు, స్వభావాన్ని, నిర్మాణాన్ని రక్షించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. మతపరమైన కట్టడాలు అంటే అవి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారా లు...ఏవైనా కావచ్చు, 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు వాటి స్వరూపం ఎలా ఉందో అలాగే కొనసాగించాలని ఈ చట్టం చెబుతోంది. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామ మంది రం నిర్మించాలని బీజేపీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమం బలం పుంజుకోవడంతో కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1991లో 'ది ప్లేస్ ఆఫ్ వర్షిప్ (స్పెషల్ ప్రొవిజన్స్)' చట్టం తీసుకొచ్చింది. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ దీనిని గట్టిగా వ్యతిరేకించింది. 1991లో అమల్లోకి వచ్చిన ఈ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. సర్వోన్నత న్యాయస్థానం ఇప్పుడు వాటిని విచారిస్తోంది. కాగా, మతపరమైన ప్రార్థనా స్థలాలను సర్వే చేయాలని కోరుతూ కొత్తగా దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించరాదని, ప్రస్తుతం విచారణలో ఉన్న పిటిషన్లపై తాత్కాలిక లేదా తుది ఉత్తర్వులు జారీ చేయరాదని దేశంలోని అన్ని కోర్టులను సుప్రీంకోర్టు తాజాగా ఆదేశిం చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 చెల్లుబాటుపై విచారణ జరిపి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కోర్టులు సంయమనం పాటించాలని తెలిపింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. దీంతో జ్ఞానవాపి, మథుర, సంభల్ సహా 10 మసీదులు, దర్గాలపై హిందూ పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నిలిచిపోయింది. వీటి మతపరమైన అసలు స్వభావాన్ని తెలుసుకునేందుకు సర్వే చేయాలని ఈ పిటిషనర్లు కోరుతున్నారు. సీజేఐ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 6 పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలను ఇచ్చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 నిబంధన లను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. ఈ పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రార్థనా స్థలాల చట్టం1991 మీద దాఖలైన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు చెప్పబోయే తీర్పు మీద దేశంలో ప్రస్తుతం వివాదంలో చిక్కుకున్న డజన్ల కొద్దీ ప్రార్థనాలయాల భవిష్యత్ ఆధారపడి ఉంది. ఇందులో ఎక్కువ భాగం కట్టడాలు ముస్లింలకు చెందినవి. వీటి మీద హిందూ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. కోర్టు కేసుల్లో చిక్కుకున్న వాటిలో జ్ఞానవాపి, షాహి ఈద్గా, వారణాసి, మధురలోని రెండు వివాదాస్పద మసీదులు ఉన్నాయి. రెండు వారాల కిందట అజ్మీర్ దర్గా విషయంలో దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం రాజస్థాన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అజ్మీర్‌లో ప్రతిరోజూ వేలమంది సందర్శించే 13వ శతాబ్దానికి చెందిన ఈ సూఫీ మందిరాన్ని హిందూ ఆలయం మీద నిర్మించారని కోర్టులో పిటిషన్ దాఖలైంది. నెల రోజుల కిందట ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ 16వ శతాబ్దానికి చెందిన మసీదులో సర్వే నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. ఇందులో నలుగురు మరణించారు. సర్వే నిర్వహించాలన్న కోర్టు నిర్ణయంపై ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కోర్టులు సర్వేకు ఆదేశాలు జారీ చేసినప్పుడల్లా ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. జ్ఞానవాపి మసీదు విషయంలోనూ ఇదే జరిగింది. 17వ శతాబ్దంలో కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మసీదు నిర్మించారని హిందూ సంఘాలు ఆరోపించాయి. జ్ఞానవాపి మసీదులో సర్వే నిర్వహించాలన్న కోర్టు ఆదేశాలను ముస్లిం సంఘాలు వ్యతిరేకించాయి. ఇది 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి విరుద్ధమనేది వారి వాదన. అయితే 2022లో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ సర్వేను ఆపాలని చెప్పలేదు. 1947 ఆగస్టు 15నాటికి ఉన్నప్రార్థనాలయాల స్వభావాన్ని మార్చడానికి ప్రయత్నించనంత వరకు, వాటిపై దర్యాప్తును 1991 చట్టం నిరోధించలేదని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. ఈ ఉత్తర్వులను అనేక మంది విమర్శించారు. వివిధ ఆరోపణల వల్ల స్థలాల చారిత్రక స్థితిని నిర్ణయించడం అనేది మతాల మధ్య ఘర్షణలను, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చట్టాన్ని తొలగించినా లేక బలహీనపరిచినా అది ఇలాంటి అనేక పిటిషన్లకు గేట్లు తెరవడం లాంటిదేనని ప్రతిపక్ష నాయకులు, ముస్లిం సంఘాల నేతలు భావిస్తున్నారు. దీని వల్ల దేశంలో హిందువులు, ముస్లింల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని అంటున్నారు.

# స్వర్ణాంధ్ర విజన్-2047 ఆవిష్కరణ



అమరావతి : స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు. అంతకుముందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర ఏ 2047 పై ఏర్పాటు చేసిన స్టాల్‌లను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు సందర్శించారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలు.. పేదరికంలేని సమృద్ధికరమైన అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలకు నైపుణ్యాలకు కేంద్రంగా రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిష్కృతమయ్యేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం రూపొందించిన పది సూత్రాలు స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరులు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం ఈ సూత్రం ప్రధాన లక్ష్యం. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్.. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశం. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు - వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారు. స్వచ్ఛాంధ్ర స్టాల్ వద్ద సీఎం చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌ను 10సూత్రాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆక్వా ఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ధాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు.

ట్రాఫిక్ ఆంక్షలు..

స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమానికి శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజలు, అధికారులు తరలివచ్చిన నేపథ్యంలో విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు నగర ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. విజయవాడలోకి భారీ వాహనాలు రాకుండా నగరం వెలుపల నుంచే వాటి రాకపోకలను నియంత్రించనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్, గుడివాడ, పామర్రు అవనిగడ్డ మీదుగా మళ్లించనున్నట్లు చెప్పారు. చెన్నై-హైదరాబాద్ వెళ్లే వాహనాలను మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, నల్గొండ మీదుగా హైదరాబాద్‌కు మళ్లించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

## ప్రజా సమస్యలపై పోరాడే ఫార్ములే కేటీఆర్ : బాల్కసుమన్




హైదరాబాద్ : ప్రజా సమ్యస్యల మీద పోరాడే పోరాట ఫార్ములే కేటీఆర్ అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఆశా కార్యకర్తలైన, ఆడబిడ్డల మీద, గురుకుల పసిబిడ్డల ఫుడ్ పాయిజనింగ్ మీద స్పందించి సర్కార్ మెడలు వంచే ఫార్ములే కేటీఆర్ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి మీద జరుగుతున్న దాడులను ప్రశ్నించే ఫార్ములే కేటీఆర్, ఏడాదికాలంగా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న మూర?పు సీఎం ఆగడాలను,అన్యాయాలను నిలదీస్తున్న నాయకుడే మన కేటీఆర్ అని చెప్పారు. ప్రభుత్వానికి మింగుడుపడని, కొరకరాని కొయ్యగా మారి, ప్రజలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన కేటీఆర్‌పై సర్కారు కుట్రలు, కుతంత్రాలకు కొదవలేదని విమర్శించారు. ప్రశ్నించడమే నేరమా, నిలదీయడమే పాపమా? అని ప్రశ్నించారు. లగచర్ల, దిలావర్‌పూర్‌పై, రైతుకు బేడీల మీద, విద్యార్థుల మరణాలపై, గురుకుల సంక్షోభాలపై నిలదీస్తున్నందుకే కేటీఆర్ కుట్రలా అంటూ నిలదీశారు. కిషన్ రెడ్డిని కిస్మత్ రెడ్డి అంటు విమర్శించిన సీఎం రేవంత్.. స్వయంగా వెళ్లి ఆయనకు సన్మానం చేస్తాడని, కిషన్‌రెడ్డి చేయించుకుంటాడని విమర్శించారు. ప్రజలను అరిగోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతిస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీలో కుస్తీ పడతాయని, తెలంగాణలో మాత్రం దోస్తీ చేస్తాయన్నారు. మీ కుట్రలకు, కుతంత్రాలకు తమ నాయకుడు అదరడు, బెదరడని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటాడని, మీ అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలపై నిలదీస్తూనే ఉంటాడని స్పష్టం చేశారు.

## ఇవి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కాదు...

### ఈవీఎం ప్రభుత్వాలు: ఎంపీ సంజయ్‌రౌత్

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ తీవ్ర విమర్శలు చేశారు. జమిలి ఎన్నికల నిర్వహణపై సరైన పరిశోధన, సరైన సవరణలు జరగలేదని రౌత్ వ్యాఖ్యానించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక ప్రధాని నరేంద్రమోదీ 2029 వరకు పదవిలో కొనసాగుతాడనే నమ్మకం తనకు లేదని అన్నారు. 'జమిలి ఎన్నికలకు సంబంధించి సరైన సవరణలు, పరిశోధన జరగలేదు. ప్రధాని ఎప్పుడూ తన మనసులోని మాటలు చెబుతుంటాడు. కానీ ప్రజల మనసులో ఏముంది..? ప్రతిపక్షాల మనసులో ఏముంది..? అనే విషయాలను గురించి ఆయన ఆలోచించరు. మోదీ 2029 వరకు ప్రధానిగా కొనసాగుతారనేది నాకు అనుమానమే. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. కేంద్రంలో, మహారాష్ట్రలో ఏర్పాటైన మీ ప్రభుత్వాలు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కావు. అవి ఈవీఎంల ద్వారా ఏర్పాటైన ప్రభుత్వాలు' అని రౌత్ వ్యాఖ్యానించారు. మరోవైపు పలువురు కాంగ్రెస్ ఎంపీలు కూడా జమిలి ఎన్నికలపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే అవకతవకలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు జరగడంవల్ల ఎన్నికల ఖర్చు భారీగా తగ్గిపోయి దేశ జీడీపీ 1.5 వరకు పెరిగే ఛాన్స్ ఉందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ చెప్పడాన్ని కొందరు కాంగ్రెస్ ఎంపీలు తప్పుపట్టారు.

## జగదీప్ ధన్‌కడ్, మల్లిఖార్జున్‌ఖర్గేల మధ్య మాటల యుద్ధం

న్యూఢిల్లీ : రాజ్యసభలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. ఛైర్మన్ జగదీప్ ధన్‌కడ్.. ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే మధ్య మాటల యుద్ధం సాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని విపక్షాలు కోరాయి. ఆ సమయంలో ఛైర్‌లో ఉన్న ధన్‌కడ్ మాట్లాడుతూ.. గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసు అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్లు ధన్‌కడ్ పేర్కొన్నారు. విపక్షాలు పట్టుపట్టడంతో.. ఛైర్మెన్ ధన్‌కడ్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డను, నేను ఎటువంటి బలహీనతను ప్రదర్శించబోనని ధన్‌కడ్ తెలిపారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.

## ఫోన్ లాక్కున్నందుకు కత్తితో పొడిచిన స్టూడెంట్


లక్నో : కాలేజీకి మొబైల్ ఫోన్లు తెచ్చిన విద్యార్థుల నుంచి టీచర్ వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఒక జూనియర్ ఇంటర్ విద్యార్థి దీనిపై కక్షగట్టాడు. మూడు రోజుల తర్వాత కత్తితో దాడి చేసి ఆ టీచర్‌ను పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆయన మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మిహిన్‌పూర్వాలోని నవయుగ్ ఇంటర్ కాలేజీలో మొబైల్ ఫోన్లు నిషేధించారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట ఇంగ్లీష్ టీచర్ రాజేంద్రప్రసాద్ క్లాస్‌లో విద్యార్థులను చెక్ చేశాడు. మొబైల్ ఫోన్లు తెచ్చిన వారి నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్లను ఆ విద్యార్థులకు తిరిగి ఇచ్చేశాడు. కాగా, ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ చర్యపై కొందరు విద్యార్థులు ఆగ్రహించారు. గురువారం ఒక స్టూడెంట్ క్లాస్‌లో ఆ టీచర్‌పై కత్తితో దాడి చేశాడు.

## తమిళనాడులో అగ్ని ప్రమాదం ఏడుగురు మృతి

చెన్నై : తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కుకుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసుపత్రులకు తరలించారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. మెడికల్ ఫెసిలిటీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ధ్యానం శరణం గచ్ఛామి

తపస్సు చేయడానికి కారడవుల్లోకి వెళ్లాల్సిన పనిలేదు. హిమశిఖరాలపైకి చేరుకోవాల్సిన అవసరం అంతకన్నా లేదు. ఉన్నచోటే ఉండి ధ్యానం కొనసాగించవచ్చు. ధ్యానం అంటే చంచలమైన మనసును జయించడానికి ఉపయోగకరమైన ఒక ఉపకరణం, ఒక పక్రియ. అనుక్షణం సంకల్ప వికల్పాలకు గురయ్యే మనసును అలా నిలబెట్టడమే ధ్యానం. ఆలోచనా రహిత శూన్యస్థితిలో ఉంచడమే ధ్యానం. మనసు శూన్యమైనప్పుడు మానవ చైతన్యం, విశ్వ చైతన్యంతో అనుసంధానమై మనిషికి తనేంటో తెలిసిపోతుంది. తను పుట్టింది ఎందుకో తెలుసుకుంటాడు. తన గురించే కాదు సాటి జీవుల గురించి ఆలోచించే స్థితికి చేరుకుంటాడు. ధ్యానం చేయడం అంటే యజ్ఞం చేసినంత కష్టపడాల్సిన పనిలేదు. హాయిగా సుఖాసనంలో కూర్చొని, రెండు చేతులు కలిపి, చేతి వేళ్లు జోడించి.. సహజంగా సాగే శ్వాసక్రియపై దృష్టి సారించడమే! సహజంగా జరుగుతున్న ఉఛ్వాస, నిశ్వాసలను ఏకధారగా గమనించాలి. మధ్యలో మనసులో పలు ఆలోచనలు వస్తుంటాయి. వాటిని వదిలేస్తూ మళ్లీ శ్వాస మీద ధ్యాస ఉంచాలి. కొన్నాళ్ల సాధన తర్వాత ఓ రోజు మనసు ఆలోచనా రహిత స్థితిలోకి జారుకుటుంది. దాంతో ఆధ్యాత్మిక అవగాహన మొదలవుతుంది. గౌతముడు ధ్యాన సాధనతోనే బుద్ధుడిగా అవతరించాడు. ఆ ధ్యానమే సుమారు 2500 ఏండ్ల కిందట బుద్ధుడు ఆచరించిన 'ఆనాపానసతి'. 'ఆన' అంటే లోపలకి వెళ్లే శ్వాస. 'అపాన' అంటే బయటకు వచ్చే గాలి. 'సతి' అంటే వాటితో కలిసి ఉండటం. ఆలోచనా రహిత స్థితిలో.. 'పని చేస్తుంటే పని మీద ధ్యాస %-% పని లేకుంటే శ్వాస మీద ధ్యాస' అని బ్రహ్మర్షులు పేర్కొన్నారు. అంటే పని మీదే పూర్తి ధ్యాస పెట్టడంతో మీకు ఏ ఆలోచనలుండవు. మీరు చేస్తున్న పనిలో మీ నైపుణ్యాన్ని పూర్తిగా ఉపయోగించగలుగుతారు. పనిలేకుంటే శ్వాస మీద ధ్యాసతో అనవసరపు ఆలోచనలు మీ దరికి చేరవు.



ఆధ్యాత్మికం

# సీ.ఎం.ఆర్.ఎఫ్ కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులు పంపిణీ

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి, డిసెంబర్ 13 ( ది క్రైమ్ న్యూస్ ):** కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సారాద్యంలో సాగిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాలాన్ని పేదలకు అందించడం లక్ష్యంగా పనిచేస్తుందని. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ . కే గార్డెన్స్ లో శుక్రవారం రోజున పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి సంబంధించిన 72 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు (?72,01,052) 72 లక్షల 1 వెయ్యి 52 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 664 మంది లబ్ధిదారులకు ?1.54 కోట్ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పంపిణి చేశారు అనంతరం వారు మాట్లాడుతూ.తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని ఉదాహరణ ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని ఇసుక మాఫియా మట్టి మాఫీ లేకుండా తాను నీకంటూ గా ప్రజలకు ఫ్రీగా ఇస్తాను పంపిణీ సాగిస్తున్నానని మనకు ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి వినలేని అభివృద్ధి పనులు మంజూరు చేసినారని రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.





## ఆకతాయిగా కాకుండా అవసరమైతేనే 108కి ఫోన్ చేయాలి

### - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సమకూర్చిన 250 నూతన అంబులెన్స్ వాహనాలలో తిమ్మాపూర్ మండలానికి అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని,అత్యవసర పరిస్థితులలో రోగి ప్రాణాన్ని కాపాడే అంబులెన్స్ సేవలకోసం, ఆకతాయిగా కాకుండా అవసరమైతేనే 108కి ఫోన్ చేయాలని ప్రజలను ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వైద్యులు వెంకటరమణ, వైద్యులు అరుణ, వైద్యులు కిరణ్, వైద్యులు సాహితి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎస్.కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, పోలు రమేశ్, ముస్కుల లక్ష్మారెడ్డి, నగునూరి శ్రీనివాస్, బుర్ర వంశీ,తాళ్ల కిరణ్, దొనపాటి మధుసూదన్ రెడ్డి, ఎస్.మహేశ్, చిలుకూరు అనిల్, పైడిపల్లి స్వామితో పాటు అంబులెన్స్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కేజీబీవీ పిల్లలకి బ్లాంకెట్లు, వాటర్ హీటర్లు పంపిణీ



**ధర్మపురి డిసెంబర్ 13, (ది క్రైమ్ న్యూస్):** కేజీబీవీ పిల్లలకి బ్లాంకెట్లు, వాటర్ హీటర్లు పంపిణీ చేసినట్లు ధర్మపురి ఎంఈఓ సీతాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతాకాల చలికి విద్యార్థులు ఇబ్బంది పడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిచే సరఫరా చేయబడిన బ్లాంకెట్లను కేజీబీవీ ధర్మపురి మరియు బుగ్గారం మండలాల విద్యార్థులకు నేడు ధర్మపురి ఎంఈఓ ఎస్. సీతాలక్ష్మి మరియు బుగ్గారం ఎంఈఓ ఎస్. వెంకటేశ్వర్లు మరియు ధర్మపురి కేజీబీవీ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ వి. అరుణ విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల స్నానాలకి వేడి నీరు ఇచ్చే నేపథ్యంగా గవర్నమెంట్ వారిచే సప్లై చేయబడిన వాటర్ హీటర్లని అమర్చే ఏర్పాట్లు చేయించారు. ఈ సందర్భంగా ఇరువురు ఎంఈఓ లు ఎస్ సీతాలక్ష్మి మరియు ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఇట్టి వసతులన్నీ సద్వినియోగం చేసుకొని విద్యార్థిని విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించి సత్ఫలితాలు సాధించే విధంగా తగు విద్యాబోధన జరిగేట్లు చూడాలని స్కూల్ %వా.ా% లను మరియు టీచర్లను కోరారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**హుజురాబాద్ డిసెంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** హుజరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కరీంనగర్ అర్బన్ సిటీ లోని బస్టాండ్ రోడ్డు ఓల్డ్ హై స్కూల్ ,కుమార్ వాడి, రాంనగర్, పద్మా నగర్‌లలో గౌట్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 133 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడులను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్) ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి సంవత్సరము గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు జగదీశ్వర్ పరీక్ష ప్యాడులను విద్యార్థులకు అందించడం, టాలెంట్ టెస్ట్ లు నిర్వహించే ప్రోత్సాహక బహుమతులు అందించడం అభినందనీయమని తెలిపారు. బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు షేక్ చాంద్, సిహెచ్ .లక్ష్మణ్, కె.భద్రయ్య, ఎం. దినేష్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ అనిల్‌ను సన్మానించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈనెల 11న ఎల్ఎండిలోని తాపాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కళ్యాణమండపంలో టీయూజేడబ్ల్యూ జర్నలిస్ట్ యూనియన్ నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన తిమ్మాపూర్ మండల ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ సిరిసిల్ల అనీల్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించారు.మండల ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, కెమెరామెన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనిల్ కుమార్ ఎమ్మెల్యే కవ్వంపల్లిని కోరారగా స్పందించిన ఎమ్మెల్యే జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ బాధ్యులు,మండల విలేకరులు, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## మహిళా సంఘం ఆర్పీలను అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**జమ్మికుంట డిసెంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ పరిధిలో గల మహిళా సంఘం మున్సిపల్ ఆర్పి లను శుక్రవారం ఉదయం 6 గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం రోజున ఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత, ఆదేశాల మేరకు శుక్రవారం రోజున హైదరాబాదులోని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు, మహిళా సంఘాల ఆర్ పి లు సభ్యులు 30 మందితో కలిసి ముట్టడికి బయలుదేరు సమయంలో జమ్మికుంట పోలీసులు వీరిని అడ్డుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు, అనంతరం పోలీసులు సొంత పూచికత్తుపై మధ్యాహ్నం 12 గంటలకు వదిలిపెట్టారు ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆర్పీలు ఎండి ఆ బేధా భాను, మాట్లాడుతూ గత కొద్ది కాలంగా చాలీచాలని 6000 రూపాయల జీతంతో ఉదయం 8 గంటలకు మొదలుకొని రాత్రి 8 గంటల వరకు కష్టపడుతున్నామని మా కష్టాన్ని ఎవరు గుర్తించడం లేదని గత ఏడు నెలలుగా మాకు జీతాలు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి విషయాన్ని గ్రహించి మాకు 20,000 జీతంతో పాటు ఉద్యోగ భద్రతపై ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్ ఐడి కార్డులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, లేని క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ఆర్పీలమంతా ఏకమై నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీలు టీ .దేవేంద్ర, పి రజిత, కే రజిత, అభేదాభాను, కే విజయలక్ష్మి, కే లత, ఎండి అసియా అంజుమ్, కే శారద, పి ఉమాదేవిలతో 30 మంది మహిళా ఆర్టీలు పాల్గొన్నారు.

## రైతులకు చెల్లింపులో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానం

- 91 శాతం రైతులకు చెల్లింపులు అందజేత
- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 13:** తెలంగాణలో పెద్దపల్లి జిల్లా రైతులకు చెల్లింపులో ప్రథమ స్థానంలో ఉందని అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోఇప్పటివరకు 2 లక్షల 40 వేల 451 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో సన్న రకం 1 లక్ష,79 వేల 598 మెట్రిక్ టన్నులు సన్నరకం కాగా అలాగే 60 వేల82 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం వరి కొనుగోలు చేయడం జరిగిందని ఒక కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 555 కోట్ల 80 లక్షల రూపాయలు వరి ధాన్యం కొనుగోలు చేయగా అందులో 508 కోట్ల 91 లక్షల రూపాయలు 91% రైతులకు చెల్లింపులు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అలాగే రైతులకు 75 కోట్ల 82 లక్షల బోనస్ రాగా 63 కోట్ల 52 లక్షల రూపాయల 94 వేల రూపాయలు అనగా 83% చెల్లింపు జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు జోరు అందుకున్నాయని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు కూడా చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బి రాజేందర్ తదితరులు ఉన్నారు.

# చట్టాన్ని గౌరవించి పాటించే వారికి ఫ్రెండ్లీ పోలీసింగ్

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- మీరు (రౌడీ షీటర్స్), మీ పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండటానికి నేరా ప్రవృత్తి వీడి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండి
- పెద్దపల్లి జిల్లాలోని రౌడీ షీటర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించిన రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ ఐపిఎస్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** చట్టాన్ని గౌరవించి పాటించే వారికి ఫ్రెండ్లీ పోలీసింగ్ కానీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని బంధం పల్లి స్వరూప గార్డెన్స్ లో జిల్లాలో రౌడీ షీటర్స్ లలో మార్పులో భాగంగా మానవీయ కోణంతో ఫర్ బెటర్ లైఫ్ అనే నినాదంతో రౌడీ షీటర్స్‌లో మార్పు కోసం కౌన్సిలింగ్ నిర్వహించి ఒక అవకాశం ఇస్తున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గారు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ మాట్లాడుతూ నేటి నుండి రౌడీ షీటర్స్ లో ఉన్న వారు ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్భలంతో, ప్రలోబలతోనైనా నేరాలలో పాలుపంచు కోకూడదు ఈరోజు కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవించాలని, నేరస్తులు తొందర పాటులో నేరాలు చేసిన, ఎలాంటి తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. రౌడీ షీటర్స్ తన పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని, రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగింది దానికి అనుగుణంగా గంజాయి నిర్మూలనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా గంజాయి అమ్మిన, కొని సరఫరా చేసిన, అక్రమ రవాణా చేసిన, తాగిన, నిల్వ ఉంచిన, ప్రలోభాలకు గురై భూ కబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం చేయడం, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని చట్టపరమైన కేసులు నమోదు చేయడం, పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరి కదలికలు, చర్యలు మాకు తెలిసిపోతాయాన్నారు. భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తంతో ఉండాలని, నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి రౌడి షీట్ ఓపెన్ తరువాత నుండి ఎప్పటి వరకు మీ



యొక్క ప్రవర్తన కదలికలు తెలుసుకొని రికార్డ్స్ పరిశీలించి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సీఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## - బిఆరెస్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి డిసెంబర్ 13, (ది క్రైమ్ న్యూస్):** బిఆరెస్ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బిఆరెస్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం గోవిందుపల్లె గ్రామ బిఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షులు కోల శంకరయ్య తేదీ 27 జులై 2024 న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. బిఆరెస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 2 లక్షల ఇన్సురెన్స్ చెక్కును మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం శంకరయ్య భార్య మమతకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బిఆరెస్ పార్టీలో సభ్యత్వం ఉండటంతో చనిపోయిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సురెన్స్ చెక్కు కొండత భరోసా అని కొప్పుల ఈశ్వర్ అన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల భీమా అందిస్తున్న ఏకైక పార్టీ దేశంలో తెరాస ఒక్కటే అని కొప్పుల పేర్కొన్నారు. బిఆరెస్ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# శ్రీ ఆది వరహాస్వామిని దర్శించుకోవడం నాఅదృష్టం

## - పెద్దపల్లి అదనపు కలెక్టర్ వేణు



రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 13: కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివార స్వామిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహ స్వామిని ఆయన జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బి రాజేంద్రతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కాంతారెడ్డి అదనపు కలెక్టర్ వేణుకు మరియు జిల్లా సరఫరాల శాఖ అధికారి బి రాజేందర్ లను ఆలయ కార్య నిర్వహణ అధికారి కాంతారెడ్డి వారిని శాలువతో సత్కరించారు. ఆలయ పూజారి రామాంజనేయ స్వామి వారి వద్ద పూజలు చేయించి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆదివారహస్వామి పెద్దపెల్లి జిల్లాలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని ఇక్కడి ప్రజలు చాలా అదృష్టవంతులని ఆయన అన్నారు. అలాగే ఆదివారా స్వామి వివరాలను ఈవో కాంత రెడ్డి నీ అడిగేది తెలుసుకున్నారు. ఆయన వెంట డిటి రాజేందర్ తదితరులు ఉన్నారు.

# క్షయ నిర్మూలనకు

## ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ 13:** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుము బిగించాలని వైద్య సిబ్బంది సూచించారు. శుక్రవారం కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో పలువురికి క్షయ వ్యాధి పరీక్షలను ఎస్ టి ఎస్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ శారద నిర్వహించారు. మొత్తం 80 మందికి పరీక్షలను నిర్వహించారు. అలాగే ఆ శాంపిళ్లను జిల్లా ప్రభుత్వ ఆర్ఎన్టిసిపి లేబుల్లో మరియు సిబిఎన్ ఎ ఎ టి మిషన్లలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ కాకపోతే ఎక్సరే పెద్దపల్లి మెయిన్ హాస్పిటల్ కు నిక్షయ్ శివీర్ కు ప్రభుత్వ వాహనంలోపంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 14న నాగారం గ్రామంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరెడ్డి, హెచ్ ఎస్ రాజేశ్వరి, ఏఎన్ఎంలు, బాల భారతి, శ్రీలత, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# రొంపకుంట ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 13:** కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తీసుకొని వచ్చిన రక రకాల ఆహార పదార్థాలు అమ్మకానికి ఉంచగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు వాటిని ఆసక్తి గా తిలకించడం తో పాటు వాటి రుచిని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వేగోళం సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులకు వివిధ రకాల ఆహార పదార్థాల పట్ల అవగాహనతోపాటు, గణిత భావనలు, అమ్మడం, కొనడం వంటి వ్యాపార భావనలు, కమ్యూనికేషన్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉత్సాహం తో పాల్గొన్నారని మంచి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తెచ్చిన వారికి ప్రత్యేక బహుమతులతో అభినందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవత, సంతోష్, వనిత, పోషకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు

## ప్రతి ఒక్కరూ సహకరించాలి: ఎంపీడీవో లలిత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 13:** కమాన్ పూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి అని ఎంపీడీవో జీ లలిత అన్నారు. శుక్రవారం మండలంలో ఇందిరమ్మ గృహాల సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నుండి సర్వేయర్లు ఇండ్ల సర్వేకి వచ్చినప్పుడు గ్రామ ప్రజలు వారి యొక్క భూమి యొక్క పత్రాలు మరియు ఇతర ధ్రువీకరణ పత్రాలను వారికి ఇచ్చి సహకరించాలని కోరారు. దరఖాస్తుదారుల ప్రతిఇంటికివచ్చి సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్ పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, రామ్మోహన్, జంజర్ల అమల, ఆమీన భాను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన కమాన్ పూర్ విద్యార్థి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 13:** కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించుచున్న జే వర్షిత 9వ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనకు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసిలో జరుగుతున్న ప్రదర్శనలో కమాన్ పూర్ విద్యార్థి వర్షిత ఇంటలిజెంట్ హెల్మెట్ లకు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. చివరి రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక జరగగా కమాన్ పూర్ విద్యార్థిని ప్రదర్శన ఆకర్షణగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. కమాన్ పూర్ విద్యార్థి ఎంపిక కావడాన్ని మండల విద్యాధికారి ఐ విజయకుమార్ జై వర్షిత గైడ్గా వ్యవహరించిన పి సతీష్ ఉపాధ్యాయుని అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో రాణించి కమాన్ పూర్ పాఠశాల పేరును పేరు ప్రఖ్యాతలుగాంచాలని విజయ్‌కుమార్‌కోరారు. అలాగేవర్షితఉపాధ్యాయులు అభినందించారు.

# లేడీ డాక్టర్ హత్యాచార కేసులో..

## ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్



**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన లేడీ డాక్టర్ హత్యాచార కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే మెడికల్ కాలేజీలో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయన జైలులోనే ఉండనున్నారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఆగస్ట్ 9న నైట్ డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగింది. కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టింది. మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌తోపాటు కేసు నమోదులో ఆలస్యం వహించిన పోలీస్ అధికారి అభిజిత్ మోండల్‌ను సీబీఐ అరెస్ట్ చేసింది. కాగా, నాటి నుంచి రిమాండ్ నిమిత్తం జైలులో ఉన్న వీరిద్దరికి సీల్దా కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 90 రోజుల వ్యవధిలో తప్పనిసరిగా చార్జిషీట్ దాఖలు చేయనందున కోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు వారి తరుపు న్యాయవాదులు తెలిపారు. మరోవైపు ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో సీబీఐ విచారణను మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో బెయిల్ లభించినప్పటికీ ఆయన జైలులో ఉండనున్నారు.

# ఇటుకలు మోసే చేతులకు పలక బలపం

**- కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య - బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయం**

**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇటుక బట్టిల్లో పని చేసే వలస కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా వర్క్ సైట్ స్కూల్ పేరుతో పాఠశాలలు ప్రారంభించినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్. ఐజి పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్. ఐజి గారి ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయంగా ఇటుక బట్టీలలో పలక బలపం పట్టవల్సిన చిట్టి చేతులు ఇటుక బట్టీలలో తల్లితండ్రులతో కలిసి ఇటుకలను చేస్తూ, మోస్తున్న కార్మికుల పిల్లల పరిస్థితి తెలిసి ఇటుక బట్టి యజమానులతో మాట్లాడి కార్మికుల బాగోవులు చూడడంతో పాటు వారి పిల్లలను కార్మికులుగా మార్చవద్దని ఖచ్చితంగా వారికి విద్యాభ్యాసం కల్పించాల్సిందేనని ముఖ్య ఉద్దేశ్యం తో ఏర్పాటు చేసిన వర్క్ సైట్ స్కూల్ క్లాస్ రూములను పోలీస్ కమీషనర్ గారు పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సిపి మాట్లాడుతూ వలస కార్మికులు బతుకు దెరువు కోసం స్వరాష్ట్రం వదిలి వేలాది కిలోమీటర్ల దూరం వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నారు. వారి పిల్లలు సైతం వారి చెంతనే ఉంటూ భవిష్యత్తు కార్మికులుగా మారుతున్నారు. వలస కార్మికులు పొట్ట కోటి కోసం స్వరాష్ట్రం వదిలి ఇటుక బట్టీ లలో పని చేసేందుకు వచ్చారని, కార్మికులతో పాటు వారి పిల్లలు విద్యాభ్యాసం మాని బట్టిల్లో పని చేయడం సరికాదన్నారు. వారికి బంగారు భవిష్యత్తు ఉండాలని యజమానులతో మాట్లాడి కార్పొరేట్ స్థాయి విద్య అందించాలని పాఠశాలలు ప్రారంభిం చామన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం పోలీస్ శాఖ నుండి తమ వంతు సహకారం అందిస్తామని చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలని సదుద్దేశంతో ప్రైవేటు పాఠశాలల మాదిరిగా ఏర్పాటు చేసినట్లు సిపి గారు తెలిపారు. ఇక్కడ 70 మంది పిల్లలు ఉన్నారు వాళ్లకి ఫస్ట్ క్లాస్ నుండి ఫిఫ్త్ క్లాస్ వరకు ఒరిస్సా భాషలో నేర్పించడానికి ఒరిస్సా నుంచి టీచర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ఇటుక బట్టిలలో త్వరలో వర్క్ సైట్ స్కూల్ ఏర్పాటు చేసేలా చూస్తాం అని సిపి తెలిపారు. విద్యార్థులకు స్వయంగా పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. పిల్లలందరూ మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేయాలని పెద్దయ్యాక ఏమవుతారు అని పిల్లలు అడగగా పోలీస్ అని చెప్పారు వాళ్ళ యొక్క ఆకాంక్షలు నెరవేరాలని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు చేయాలని కోరుకుంటున్నానని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, బసంత్ నగర్ ఎస్సై స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల లాంగ్ వాల్ గనిలో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 13:** సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల లాంగ్ వాల్ గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ ఎస్.డి.హబీబ్ హుస్సేన్, సభ్యులు, కార్పొరేట్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ పర్యటించారు. వారికి ముందుగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. తదుపరి ఏర్పాటు చేసినటువంటి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గనికి సంబంధించినటువంటి పని ప్రదేశాలను, గని యొక్క ఉత్పత్తి వివరాలను తనిఖీ బృందానికి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ ఎస్.డి.హబీబ్ హుస్సేన్ మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గని సింగరేణి సంస్థలో ఉన్న భూగర్భ గనుల్లోకెల్లా అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న గని అని అన్నారు. భూగర్భ గనుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. తదుపరి గత ఏడాది వార్షిక పక్షోత్సవాల్లో సాధించిన బహుమతులను అందజేసి అభినందించారు. అదేవిధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం భద్రత పట్ల ఉద్యోగులకు మరింత అవగాహన కల్పించడం కోసం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం భూగర్భ గని లోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ ఇంజినీర్ రఘురాం, మేనేజర్ కె.జనార్ధన్, సేఫ్టీ ఆఫీసర్ రమేష్, వార్షిక భద్రత కమిటి సభ్యులు యం.కనకయ్య, బి.చంద్రశేఖర్, బి.దేశాయ్, యం.డి.రహిమత్ అలి, కె.అమర్ నాథ్, టి.సత్యనారాయణ, కె.పద్మ, వి.వలధర్, బి.చంద్రమొగిలి, బి.రవీందర్, ఎస్.సాయి చరణ్, పిట్ సెక్రెటరీ లు గంగాధర్, కొమురయ్య, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# పేపర్ లీక్ వదంతులపై పరీక్షా కేంద్రం వద్ద నిరసన..

# ఒక అభ్యర్థి చెంపపై కొట్టిన కలెక్టర్

**పాట్నా:** పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రం లీక్ అయ్యిందని అభ్యర్థులు ఆరోపించారు. ఒక పరీక్షా కేంద్రం వద్ద నిరసన చేపట్టారు. అక్కడకు చేరుకున్న జిల్లా కలెక్టర్ ఒక అభ్యర్థి చెంపపై కొట్టారు. అలాగే నిరసనకారులను తరిమేందుకు ప్రయత్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. గ్రూప్ ఏ, బీ పోస్టుల భర్తీ కోసం బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) జాయింట్ ప్రిలిమినరీ పోటీ పరీక్ష శుక్రవారం జరిగింది. ఆ రాష్ట్రంలోని 945 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు ఐదు లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. కాగా, పాట్నాలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసనకు దిగారు. పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందని, ప్రశ్నాపత్రాల పంపిణీలో జాప్యం జరిగిందని, ఆ కేంద్రంలో నిర్వహణ లోపం ఉందని ఆరోపించారు. 200 మందికిపైగా అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 175 ప్రశ్నాపత్రాలు అందించడంపై ప్రశ్నించారు. పేపర్ లీక్ అంశాన్ని లేవనెత్తిన తమను ఎగ్జామ్ సిబ్బంది బెదిరించినట్లు ఆరోపించారు. అయితే అభ్యర్థుల ఆరోపణలను బీపీఎస్సీ ఛైర్మన్ ఖండించారు. మరోవైపు పాట్నా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సింగ్ ఆ పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఒక అభ్యర్థి చెంపపై ఆయన కొట్టారు. అలాగే నిరసన చేస్తున్న అభ్యర్థులను అక్కడి నుంచి తరిమేందుకు ప్రయత్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# రైతులకు మెరుగైన పరిహారం అందించేందుకు కృషి

**- సింగరేణి భూ సేకరణ పరిహారంపై సంబంధిత రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి, డిసెంబర్ 13 ( ది క్రైమ్ న్యూస్ ):** భూసేకరణ కింద భూములు అందించే రైతులకు నిబంధనల ప్రకారం సింగరేణి సంస్థ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కోర్టు ఆదేశాల ప్రకారం రైతులు, సింగరేణి సంస్థ ప్రతినిధులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి భూ సేకరణ పరిహారం పై సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలం సుందిల్ల , ముత్యాల గ్రామాలలో సింగరేణికి సంబంధించిన భూసేకరణ అంశంపై రైతులకు మెరుగైన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నిబంధన ప్రకారం ఎంత వీలైతే అంత సింగరేణి సంస్థ నుంచి రైతులకు అధికంగా పరిహారం అందించేందుకు కృషి చేస్తామని, భూసేకరణ ప్రక్రియకు రైతులు కూడా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, సింగరేణి జిఎం 1 లలిత్ కుమార్ , రామగిరి తహసిల్దార్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుకై ధర్నాను జయప్రదం చేయండి

**గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్**



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రెండో విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిసెంబర్ 19న ఇందిరాపార్క్ వద్ద గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను గొల్ల కురుమలు గొర్రెల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని జిఎంపిఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మొదటి విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గొల్ల కురుమలు అధిక మెజారిటీతో గెలిపించుకున్నారని ఎన్నికల హామీగా రెండో విడత పంపిణీ చేస్తానని చెప్పి ఏడాది గడిచినా కూడా నేటికీ రెండో విడత గొర్ల పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను విస్మరించిందని విమర్శించారు. గత ప్రభుత్వమే విస్మరించిందని ఈ ప్రభుత్వాన్ని గెలిపిస్తే దొందూ దదే అన్న తీరుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండో విడత గొర్రెల పంపిణీగా లబ్ధిదారుల వ్యక్తిగత అకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాభవన్ ముట్టడి చేయడానికి కూడా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లాలోని గ్రామాల సొసైటీ అధ్యక్షులు గొర్ల కాపర్లు గొల్ల కురుమలు డిసెంబర్ 19న ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, జిఎంపిఎస్ నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, గజ్జి యాకయ్య, బొమ్మసాని అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపరాంకుండ్రమ్‌లో వెలిగిన మహాదీపం..



**తమిళనాడు:** కార్తీక దీపం పండుగను పురస్కరించుకుని తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తిరుపరాంకుండ్రమ్‌లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం సమీపంలోగల కొండపై మహాదీపాన్ని వెలిగించారు. ప్రతి ఏడాది అక్కడ 'కార్తీకగాయ్ దీపం పండుగ (కార్తీక పౌర్ణమి)' సందర్భంగా మహాదీపాన్ని వెలిగించడం ఆనవాయితీగా వస్తున్నది. అంతేకాదు ఈ మహాదీపానికి ప్రత్యేకత ఉన్నది. భారీ రాగి దీపంతలో 160 కిలోల నెయ్యి, 5 కిలోల కర్పూరం వేసి ఈ దీపాన్ని వెలిగిస్తారు. ఈ దీపానికి వినయోగించే ఒత్తిని సుమారుగా 100 మీటర్ల వస్త్రంతో తయారు చేస్తారు. ఆ ఒత్తిని నెయ్యిలో ముంచి వెలిగిస్తారు. పరిసరాల్లో వెలుగులు విరజిమ్ముతూ రాత్రంతా ఆ దీపం వెలుగుతూనే ఉంటుంది.

# కార్పొరేట్ వైద్యం పొందలేని స్థితిలో సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కార్పొరేట్ స్థాయి వైద్యం పొందలేని సమయంలో బాధితులు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేని స్థితిలో తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మీ , షాదీ ముబారక్ ద్వారా మేలు చేకూరుతుందని తెలిపారు.మండలంలో 53 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 14.10 లక్షల రూపాయల చెక్కులు, 63 మందికి కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ కింద 63.07 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి అందజేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో వీ. వరలక్ష్మి, తహశీల్దార్ బి.రాజేశ్వరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, జిల్లా నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, గసికంటి సంపత్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, మహేందర్, సహదేవ్,బాబురావు, గొల్లెన కొమురయ్య , మాషం రామకృష్ణ , తాళ్ల నరేశ్, కనకం అశోక్, కోండ్ర సురేష్, ముక్కెర సతీష్, కనకం కుమార్,మడుపు ప్రేమ్ కుమార్, నల్ల శ్రీనివాస్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఆసక్తి గల క్రీడల్లో రాణించేందుకు విద్యార్థులు సాధన చేయాలి

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ పోటీలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు,ధృవపత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... క్రీడలను నిర్లక్ష్యం చేయకుండా ఆసక్తి గల క్రీడల్లో రాణించేందుకు విద్యార్థులు సాధన చేయాలన్నారు. క్రీడల వల్ల పోటీతత్వం పెరిగి, విద్యార్థుల మధ్య చెలిమి, బలిమి పెంపొందడంతో సత్వర నిర్ణయాలు తీసుకునే లక్షణాలు అలవడతాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయిలో పతకాల పట్టికలో దేశం వెనుకబడడానికి ఆటలపట్ల నిరాధరణ, పాఠశాల స్థాయి నుంచి తగిన శిక్షణ ఇవ్వకపోవడమే కారణమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అభిప్రాయపడ్డారు.అనంతరం దాచారం గ్రామంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసిరోడ్డు పనిని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వంటగది నిర్మాణ పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ , ఎంపీడీవో కడవెర్గు ప్రవీణ్, తహశీల్దార్ ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ మహతి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీరాములు,పిజికల్ డైరెక్టర్ మాలతి, పంచాయతీరాజ్ ఏఈ సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్, బోనాల మల్లేశం, జి.మల్లేశం, పార్టీ నాయకులు ఎం.చెన్నారెడ్డి, కె.సందీప్, ఆర్ నర్సయ్య, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలి

## - తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం



**ధర్మపురి డిసెంబర్ 13,(ది క్రైమ్ న్యూస్):** పెండింగ్లో ఉన్న ప్రభుత్వ టీచర్‌ల డిఏలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం ఏర్పాటు చేసిన వాల్ పొస్టర్ ఆవిష్కరణలో వారు మాట్లాడుతూ నాలుగు పెండింగ్ డిఏలు మరియు కొత్త పిఆర్సి అమలుకై డిసెంబర్ 17న ధర్మా గ్రహ దీక్ష ఉందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పేర్కొన్నారు. ధర్మపురి మండల శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ డీఏ లను మరియు నూతన పిఆర్సి అమలుకై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 17న ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్మ గ్రహ దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగిందని వారు తెలిపారు. ఇట్టి పోస్టర్ ఆవిష్కరణలో తపస్ బాధ్యులు మాట్లాడారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు, చెల్లించాలని మరియు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 17న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్మ గ్రహ దీక్షకు ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై ఈ దీక్షను విజయవంతం చేయవలసిందిగా తపస్ ఉపాధ్యాయ సంఘ బాధ్యతలు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రొట్టె శ్రీనివాస్, జిల్లా బాధ్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్, బండి ప్రవీణ్, శీలం రాజేష్, మారంపల్లి రాజేష్, బుగ్గారపు హరీష్, చల్ల కృష్ణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్ మరియు మండల కార్యవర్గ సభ్యులు కాసెట్టి వెంకటరమణ, సుద్దాల మధు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌ను శాసిస్తున్న ఈవీ కార్లు. స్పీడ్ అండ్ లుక్స్‌లో వీటికి ఏవీ సాటిరావంతే



రిమాక్ నెవెరా సూపర్ ఈవీ కారు ఎలక్ట్రిక్ మోటార్లు 1,914 బీహెచ్‌పీ పవర్‌తో వస్తుంది. ఈ కారు 2,360 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.74 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు 415 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకుంటుంది. రిమాక్ ఆటోమొబిలిటీకు సంబంధించిన క్రొయేషియన్ కార్ కంపెనీ ఈ కారు తయారు చేస్తుంది. పినిన్ఫారినా బాటిస్టా ఈవీ కారు 1877 బీహెచ్‌పీ పవర్, 2,300 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.89 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు గరిష్ట వేగం 350 కిలోమీటర్లుగా ఉంటుంది. ఈ కారు బ్యాటరీ ప్యాక్ రిమాక్ ద్వారా సరఫరా చేస్తుంది. ఈ కారు మొత్తం కార్బన్ ఫైబర్తో తయారు చేశారు. పినిన్ఫారినా బాటిస్టా ఓ స్టైలిష్ కారు అని ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అమెరికన్ ఈవీ కార్ మేకర్ అయిన లూసిడ్ లూసిడ్ ఎయిర్ సఫైర్ పేరుతో మొట్టమొదటి ఈవీ కారును రిలీజ్ చేసింది. టెస్లా మోడల్ ఎస్‌కు పోటీగా ఈ కారును రిలీజ్ చేశారు. ఈ కారులో ఉండే శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటార్‌తో 1,234 బీహెచ్‌పీ పవర్, 1,939 ఎన్ఎం టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 1.89 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు 330 కిలో మీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోతుంది. పోర్ష్చే టైకాన్ టర్బో జీటీ అనేది టైకాన్‌కు సంబంధించిన విప్లవాత్మక ఎడిషన్ టర్బో జీటీ కారు 1,019 బీహెచ్‌పీ పవర్‌తో 1,340 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు కేవలం 2.1 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ కారు గంటకు 305 కిలో మీటర్ల వేగంతో దూసుకుపోతుంది. టెస్లా మోడల్ ఎస్ టెస్లాస్‌కు చెందిన ప్లాయిడ్ వెర్షన్ 1,020 బీహెచ్‌పీ పవర్‌తో 1,420 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది కేవలం 2.1 సెకన్లలో 0-100 కిలో మీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ కారు గరిష్టంగా 320 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది.

# ద్విచక్ర వాహనాదారులకు పండగే.. ఆ టూ-వీలర్స్ లాంచ్



కొత్తగా బైక్ లేదా స్కూటర్ కొనాలనుకునే వారు ప్రతి నెలా ఏయే మోడల్స్ బైక్లు, స్కూటర్ లాంచ్ అవుతాయో? ఎదురుచూస్తూ ఉంటారు. ముఖ్యంగా ప్రతి ఏడాది మార్చి వరకూ కొత్త బైక్స్‌ను ఎవరూ కొనడానికి ఇష్టపడరు. పాత ఇంజిన్ తయారీ సంవత్సరంతో వస్తుందనే భయంతో ఆ జోలికి వెళ్లరు. అయితే ఏప్రిల్ నుంచి ఇంజిన్ తయారీ సంవత్సరం అప్‌డేట్ అవుతందనే ఉద్దేశంతో కొనుగోళ్లకు ఆసక్తి చూపుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెలలో బైక్ తయారీ కంపెనీలు కూడా సరికొత్త బైక్స్‌ను లాంచ్ చేస్తూ ఉంటాయి. మారుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఎలక్ట్రిక్ స్కూటర్లను ప్రజలు ఇష్టపడుతున్నారు. కాబట్టి ఈ నెలలో వాటి లాంచ్‌లు కూడా ఆకట్టుకుంటున్నాయి. కాబట్టి ఏప్రిల్‌లో లాంచ్ అయ్యే ఎలక్ట్రిక్ స్కూటర్లతో పాటు బైక్‌ల గురించి వివరాలను తెలుసుకుందాం. ఆంపియర్ ఎన్ఎక్స్‌జీ ఎలక్ట్రిక్ ఏప్రిల్‌లోనే లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ స్కూటర్ తక్కువ నిర్వహణతో అసాధారణమైన పనితీరును అందిస్తుంది. ఈ స్కూటర్‌ను ఒకే ఛార్జ్‌పై 100-120 కిలోమీటర్ల మైలేజ్ అందిస్తుంది. అందువల్ల ఆంపియర్ ఎన్ఎక్స్‌జీ పట్టణ ప్రజలకు అనువుగా ఉండేలా రూపొందించారు. వినూత్న ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు ప్రసిద్ధి చెందిన ఏథర్‌కు చెందిన ఏథర్ రిజ్టా కూడా ఈ నెలలో లాంచ్ చేస్తున్నారు. సొగసైన డిజైన్, ఆకట్టుకునే పనితీరు సామర్థ్యాలతో ఈ-స్కూటర్ ప్రీమియం ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్ల ప్రమాణాలను పునర్నిర్వచించటానికి సెట్ చేస్తుంది. ఈ స్కూటర్ ఇది రైడర్‌లకు మునుపెన్నడూ లేని విధంగా అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది. బీఎండబ్ల్యూ ఆర్ 1300 జీఎస్ కూడా ఈ ఏప్రిల్‌లో భారతీయ మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ బైక్ అడ్వెంచర్ టూర్స్ కోరుకునే వాళ్లను ఆకర్షిస్తుంది. రైడింగ్‌లో థ్రిల్ కోరుకునే ఈ బైక్ మంచి రైడింగ్ అనుభవాన్ని అందిస్తుంది. బజాజ్ కంపెనీ కూడా పవర్-ప్యాక్డ్ పల్సర్ 400ని ఈ నెలలోనే విడుదల చేసే అవకాశం ఉంది. అడ్రినలిన్-పంపింగ్ పనితీరుతో పల్సర్ 400 సెగ్మెంట్‌లో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయడానికి సిద్ధంగా ఉంది. ఇది రైడర్‌లకు ఉత్తేజకరమైన ప్రయాణాన్ని అందిస్తుంది. కేటీఎం, రాయల్ ఎన్‌ఫీల్డ్ (ఊహిస్తున్న క్లాసిక్ 350 బాబర్‌తో), సుజుకి జీఎస్ఎక్స్-8ఎస్‌ను ఏప్రిల్ నెలలోనే ఆవిష్కరించే అవకాశం ఉందని నిపుణులు వివరిస్తున్నారు.

# ఈ కంపెనీ గురించి తక్కువ మందికి తెలుసు! దీని షేర్ ఎంత లాభమో తెలుసా?




గ్లోబల్ వీసా ప్రాసెసింగ్, పౌరులకు ప్రభుత్వం అందించే సేవల అవుట్‌సోర్సింగ్ సర్వీసులు.. ఇవన్నీ అవుట్ సోర్సింగ్ మార్కెట్ లో ఓ భాగం. ఈ సెక్టార్ కు సంబంధించి ఏకైక లిస్టెడ్ కంపెనీ ఇంటర్నేషనల్. ఈ వ్యాపారానికి ఎక్కువ ఆస్తులు, మూలధనం అవసరం లేదు. నగదు ఉత్పత్తి బలంగా ఉంటుంది. ఇక వృద్ధి కోసం ఎక్కువ డబ్బును వెచ్చించాల్సిన అవసరం లేదు. వీటన్నింటితో పాటు, ప్రయాణ రంగంలో గ్లోబల్ రికవరీని దృష్టిలో ఉంచుకుని చూస్తే.. ఇది బలమైన సంస్థ. 2005వ సంవత్సరంలో పోర్చుగల్ రాయబార కార్యాలయానికి సేవలను అందించడం ప్రారంభించింది. కంపెనీ వ్యాపారం ఇలా ప్రారంభమైంది. మార్కెట్ వాటా ప్రయాణాల పెరుగుదల, మేజర్ కాంట్రాక్టుల రెన్యువల్ తో మెరుగుపడుతుందని భావిస్తున్నారు. అభివృద్ధిని ప్రోత్సహించడానికి, కంపెనీ ప్రభుత్వం నుండి పౌరుల సేవలు అంటే బ్యాంకింగ్ కరస్పాండెన్స్.. అంటే వ్యాపారంలోకి విస్తరిస్తోంది. వీసా ప్రాసెసింగ్, కాన్సులర్.. అంటే వ్యాపారం.. అసెట్ లైట్ లాంటిది. అంటే, ఆస్తుల కోసం పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. మరి ఈ కంపెనీ తక్కువ మందికే తెలిసినా.. దీని షేర్ ఎంత లాభమో తెలుసుకోవాలంటే ఈ వీడియో చూడాల్సిందే.

# నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా

# గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలి

- అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
- పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్ , ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదు
- గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో అభ్యర్థులకు పలు సూచనలు జారీచేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15 ,16 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లలో 4 పరీక్షలు జరుగుతాయని, పెద్దపల్లి జిల్లాలో మొత్తం 9 వేల 18 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని వీరి కోసం 18 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని, హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకుని రావాలని, ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్



అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్ సెల్ఫోన్ పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని, పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి తెలిపారు. సెల్ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ అభ్యర్థిని ఇన్వాల్వ్ చేయడం జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదని, బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు.ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓఎంఆర్ షీట్లను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలులేదని అన్నారు . అభ్యర్థి ఫోటోగ్రాఫ్ మరియు సంతకం యొక్క ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్నప్పుడు హాల్ టిక్కెట్ చెల్లుబాటు అవుతుందని, కావున లేజర్ ప్రింటర్తో వీలైతే కలర్ ప్రింటర్తో 4 సైజు కాగితంపై హాల్ టికెట్ని ముద్రించాలని , పరీక్ష తేదీ నుంచి మూడు నెలల్లోగా తీసిన అభ్యర్థి పాస్పోర్టు సైజు ఫోటోను పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు హాల్ టికెట్లోని నిర్దేశిత స్థలంలో గమ్తో అతికించాలని లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని అన్నారు. దివ్యంగ అభ్యర్థులు తప్పనిసరిగా సదరమ్ సర్టిఫికేటని చీఫ్ సూపరింటెండెంట్కు చూపించాలని, స్క్రైబ్ లేదా పరిహార సమయాన్ని క్లెయిమ్ చేయడానికి పరీక్ష రోజున హాల్ టికెట్ పై స్క్రైబ్ అనుమతించబడిన అని ముద్రించిన అభ్యర్థులకు మాత్రమే స్క్రైబ్ సేవలు అందించ బడుతాయని, అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్పై ముద్రించిన సూచనలను తప్పకుండా పాటించాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# పట్టభద్రులతో ఓటు ప్రాముఖ్యతను తెలిపి మద్దతు కోరిన ఇండిపెండెంట్ పట్టభద్రుల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్13(ది క్రైమ్ న్యూస్):** పట్టభద్రుల ప్రచార కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, పట్టభద్రులతో సమావేశమై వారికి ఓటు ప్రాముఖ్యతను తెలిపి మద్దతు కోరిన ఇండిపెండెంట్ పట్టభద్రుల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రైవేట్ పాఠశాలల సంరక్షణ కోసం 2018 లోనే కేంద్రంతో మాట్లాడి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రైవేట్ సంరక్షణ చట్టాన్ని ప్రైవేటు బిల్లు చేసి ప్రవేశపెట్టినమని, కానీ దీనిని ఎవరు సపోర్ట్ చేయక మరుగున పడిపోయిందని చెప్పుకొచ్చారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే సంరక్షణ చట్టం తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై పని చేస్తున్నానని చెప్పారు. పట్టభద్రుల సేవే మార్గం గా అభివృద్ధి ధ్యేయంగా వస్తున్నానని,కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానన్నారు ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకూడిగా కాదు మీలో ఒకడిగా ఒక సేవకుడిగా మీ ముందుకు వస్తున్నానని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో



పనిచేస్తున్న టీచర్లకు 10 లక్షల ఇన్సూరెన్స్ పదిలక్షల హెల్త్ కార్డు పై కృషి చేస్తానని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని మిగిలిన ఉన్న కళాశాలలో మొదట సిద్ధంగా ఉన్నాయని రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పచునూరి సురేందర్ ప్రైవేట్ పాఠశాలల యజమానులు బండ శ్రీకాంత్ ,సంపత్ కుమార్ , జయశ్రీ,సదాశ్రీ శ్రీమంతుల ,మల్లారెడ్డి, రాజేశ్వర్, సతీష్ ,శిరీష, విమల తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన కొత్తపల్లి మండల స్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలు...

- ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది,రాష్ట్ర దేశ స్థాయిలో రాణించాలి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్13(ది క్రైమ్ న్యూస్):** కొత్తపల్లి మండల స్థాయి సీఎం కప్ 2024 బాలుర విభాగంలో కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ ఫుట్బాల్ యోగ క్రీడాంశాల్లో టోర్నమెంట్ కం సెలెక్షన్స్ ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూలు కొత్తపల్లి లో నిర్వహించారు.ఏడు గ్రామాల నుండి సుమారు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన జట్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మెడల్స్, మేమొంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయి దేశ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఈవో అబ్దుల్ అజీం వ్యవహరించారు. ఆల్ఫోర్స్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి, ఎల్ వెంకటరమణ, బి శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, ఈ హరీష్ ,ఎస్ సందీప్ సింగ్ ,రవి, ఇంద్రజిత్ సింగ్ ,లింగన్న మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రైళ్లలో ప్రయాణించేటప్పుడు మహిళలకు ఎలాంటి హక్కులు ఉంటాయో తెలుసా?




మీరు భారతీయ రైల్వేలలో ప్రయాణించినప్పుడల్లా మీ హక్కులు, రైల్వే నియమాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. సాధారణ ప్రయాణీకుల కోసం రైల్వే అనేక నిబంధనలను రూపొందించింది. దీంతో ప్రజల రాకపోకలు సులభతరంగా మారాయి. అదేవిధంగా రైల్వే కూడా మహిళల కోసం అనేక నియమాలను రూపొందించింది. ఇందులో మహిళలు ఒంటరిగా ప్రయాణించి టిక్కెట్టు పొందలేకపోతే వారికి ఎలాంటి హక్కులు లభిస్తాయి? వారి కోసం ఎన్నో నిబంధనలు రూపొందించారు. ఇలాంటి హక్కులు సామాన్యులకు అస్సలు తెలియవు. అందువల్ల ఈ నియమాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. రైల్వేలో మహిళా కోటాలో 45 ఏళ్లు పైబడిన మహిళలకు ప్రాధాన్యత ఉంటుంది. దీనితో పాటు 3 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు కూడా ఈ మహిళలతో ప్రయాణించవచ్చు. ఆమె మహిళల కోటాలో మాత్రమే ఉంటారు. ఇంతకుముందు స్లీపర్ క్లాస్లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ సదుపాయం ఇప్పుడు ఏసీలో కూడా అందుబాటులోకి వచ్చింది. రైలులో ప్రయాణించేటప్పుడు మహిళలు ఈ హక్కులు ట్రైన్లో రిజర్వేషన్లు లేకుంటే లేదా టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తే టీటీఈ మహిళలను రైలు నుంచి దించలేరు. భారతీయ రైల్వే చట్టం ప్రకారం, మహిళ తన రైలు ప్రయాణాన్ని కొన్ని షరతులతో కొనసాగించడానికి అనుమతించబడింది. ఇది కాకుండా, రైలులో ఒక మహిళ ఒంటరిగా ప్రయాణిస్తుంటే, ఆమె టీటీఈతో మాట్లాడి తన సీటును మార్చవచ్చు. రైళ్లలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు హక్కులు ఉన్నాయి. అయితే ఒక మహిళా ప్రయాణికురాలు రైలులో ప్రయాణిస్తుంటే టిక్కెట్టు లేకుంటే, అటువంటి పరిస్థితిలో ఆమెను రైలు బోగీ నుండి బయటకు దించలేరు. %బజు% తదుపరి స్టేషన్లో టికెట్ పొందమని మహిళకు విజ్ఞప్తి చేయవచ్చు. స్త్రీ వద్ద డబ్బు లేకపోతే ఆమెపై ఎలాంటి ఒత్తిడి చేయడానికి వీలు లేదు. ఈ చట్టం 1989లో రూపొందించబడింది. రాష్ట్రపతి నుంచి పోలీస్ మెడల్, ఇండియన్ పోలీస్ అవార్డు పొందిన మహిళలకు ఛార్జీలలో 50 శాతం రాయితీ ఇస్తారు. ఇది కాకుండా యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల భార్యలకు కూడా ఛార్జీలలో రాయితీ లభిస్తుంది. 182 హెల్ప్లైన్ను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో మహిళలు భద్రతకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చు.

# ఖర్చుల అదుపు ఆ వయస్సులో చాలా కీలకం.. డబ్బు నిర్వహణలో కీలక సూచనలు



ప్రస్తుత ప్రపంచంలో డబ్బు అనేది అత్యంత ముఖ్యమైన వనరుల్లో ఒకటిగా ఉంది. అయితే యుక్తవయస్కులకు ఆర్థిక అక్షరాస్యత చాలా అరుదుగా బోధిస్తారు. అందువల్ల చాలా మంది వ్యక్తులు డబ్బు నిర్వహణ గురించి చాలా తక్కువ ఆలోచనతో పెరుగుతారు. పెట్టుబడులు, పొదుపులు, బడ్జెట్ వంటి అంశాలను ఎదుర్కొన్నప్పుడు నిమగ్నమైపోతారు. యుక్తవయసులో మనం నేర్చుకునే విషయాలు జీవితాంతం మనతోనే ఉంటాయి. అందువల్ల యుక్తవయస్కులకు మంచి డబ్బు అలవాట్లను నేర్పించాలని నిపుణులు వివరిస్తున్నారు. పిల్లల మాదిరిగా కాకుండా యువకులు ప్రాథమిక డబ్బు విషయాలను గ్రహించడానికి, డబ్బుకు ప్రాముఖ్యతను అర్థం చేసుకునే మానసిక స్థితితో ఉంటాయి. ఈ నేపథ్యంలో ఆర్థిక భద్రతకు టీనేజర్స్ నిపుణులు ఇచ్చే సూచనలు సలహాలను ఓ సారి తెలుసుకుందాం. పాకెట్ మనీ నెలవారీ లేదా వారానికోసారి పాకెట్ మనీ ఇవ్వడం వల్ల యువకులు తమ డబ్బును నిర్వహించేలా ప్రేరేపిస్తారు. మీ పిల్లలు ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బు పొందడానికి అనుమతించే బదులు, ఒక సెట్ అలవెన్స్ ఇవ్వడం వల్ల వారి డబ్బును ట్రాక్ చేయడం టీనేజర్లకు నేర్పుతుంది. వారు పొందాలనుకునే దాని కోసం డబ్బును ఆదా చేయడంతో న్యాయపరంగా ఖర్చు చేయడం వంటి నిర్ణయాలు తీసుకునేలా ఇది వారిని ప్రేరేపిస్తుంది. ఆర్థిక విద్య టీనేజర్లకు పొదుపు ఖాతా అంటే ఏంటి? ఫిక్స్డ్ డిపాజిట్ అంటే ఏంటి? మ్యూచువల్ ఫండ్స్, డెట్ ఎలా పనిచేస్తుంది? లాంటి ప్రాథమిక అంశాలను నేర్పాలి. వీలైతే మీరు వారి కోసం బ్యాంక్ ఖాతాను కూడా తెరవవచ్చు. తద్వారా వారు బ్యాంకింగ్ వ్యవస్థ గురించి తెలుసుకుంటారు. ఈ విధంగా వారు 'లాభ-నష్టాల' లెక్కలతో పాటు ఆర్థిక నిర్వహణను నేర్చుకుంటారు. పొదుపు ప్రోత్సాహం టీనేజ్లో అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయడం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా వచ్చిన సంపాదనలో కచ్చితంగా పొదుపు చేసేలా వారిని ప్రోత్సహించాలి. టీనేజర్లకు చిన్న పొదుపు లక్ష్యాలను కూడా సెట్ చేయడం ద్వారా లక్ష్యాలను సాధించడానికి వారిని ప్రోత్సహించడానికి రివార్డ్ సిస్టమ్ను పరిచయం చేయవచ్చు. ఖర్చులను ట్రాక్ చేయడం ఒకరి ఖర్చులను ట్రాక్ చేయడం వ్యక్తికి వారి ఖర్చు అలవాట్లలో ఒక నమూనాను చూడటానికి సహాయపడుతుంది. వారు ఎలా ఖర్చు చేస్తున్నారో? తెలుసుకోవడం ద్వారా టీనేజ్ వారి ఆర్థిక నిర్ణయాధికారాన్ని బాగా అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా డబ్బు-ట్రాకింగ్ యాప్లను ట్రాక్ చేయవచ్చు. గృహ బడ్జెటింగ్ ఇంటి ఖర్చుల్లో టీనేజర్లను పాల్గొనేలా చేయడం వారికి ఖర్చులపై అవగాహన కల్పించవచ్చు. విద్యుత్, నీరు, బీమా,ఇతర యుటిలిటీ బిల్లుల గురించి తెలియజేయడం వల్ల ఖర్చులపై అవగాహన వస్తుంది. ముఖ్యంగా గృహ అవసరాలకు అనువైన వస్తువుల కొనుగోలు చేసే సమయంలో వారిని మన వెంట తీసుకెళ్లడం ద్వారా ఆర్థిక నిర్వహణపై ఆలోచన ఉంటుంది.

# వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు.. ఎప్పుడంటే..?



చైనా టెక్నాలజీ సంస్థ వన్ ప్లస్ తన వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్ను ఏప్రిల్ ఒకటో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. క్వాల్కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ప్రాసెసర్ తో పని చేస్తుంది. వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్ ధర రూ.25 వేలు ఉండొచ్చునని భావిస్తున్నారు. వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతో (1440ఐ3168 పిక్సెల్స్ రిజొల్యూషన్) 6.7 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుందని భావిస్తున్నారు. రేర్ డ్యుయల్ కెమెరా సెటప్ ఉండవచ్చునని తెలుస్తున్నది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా, 8-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. బ్లాక్, గ్రీన్ కలర్ ఆప్షన్లలో ఫోన్ లభిస్తుంది. ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఆక్సిజన్ ఓఎస్ ఔటాఫ్ బాక్స్ వర్షన్ పై పని చేస్తుందీ వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్. 8జీబీ ర్యామ్ తో వస్తున్న ఈ ఫోన్ లో అదనంగా మరో 8 జీబీ ర్యామ్ వర్చువల్గా పెంచుకోవచ్చు. ఇన్ బిల్ట్ స్టోరేజీ 256 జీబీగా ఉంటుంది.. మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు. 80వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 5జీ, 4జీ, 3జీ, 2జీ, వై-ఫై, బ్లూటూత్ 5.2, జీపీఎస్, ఎఫ్ఎం రేడియో, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

# తూకంలో చేతివాటం.. రైతుల ఆగ్రహం

- ఐకేపీ నిర్వాహకుల నిర్వాకం - బట్టబయలైన వేయింగ్ మెషిన్ మానిటరింగ్
- క్వింటల్ కీ 3 కిలోలా చొప్పున అధిక తూకం
- సుమారు 256 క్వింటాల్లాకు పైగా అధిక తూకం వేశారని రైతుల ఆరోపణ









రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 13: ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజను సైతం కొనుగోలు చేసీ, క్వింటాల్ 500 రూపాయల చొప్పున బోనస్ ఇస్తమనీ హామీ ఇచ్చిన నేపథ్యంలో రైతులను ధగా చేసే మోసకారులు రైతులను ఎలా మోసం చేయాలని ఉపాయాలు పన్నుతున్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని నాగ పల్లి గ్రామంలో ఇంద్ర క్రాంతి పథకం ద్వారా ఏర్పాటు చేసిన వారితోనే కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులే రైతులను మోసం చేసిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. తీగల లింగయ్య అనే రైతు యొక్క వరధాన్యాన్ని తూకం వేస్తున్న సమయంలో వేయింగ్ మిషన్ తూకంలో అనుమానాలు వ్యక్తం చేసిన రైతులు తొట్ల మల్లయ్య యాదవ్, రమేష్ లు ఆ తూకం చేసిన వరి దాన్య బస్తానీ వేరే వేయింగ్ మిషన్ మీద తూకం వేయగా 41 కిలోల బస్తాకు గాను 42.550 కిలోలను చూపించింది. వెంటనే మోసాన్ని పసిగట్టిన సదరు రైతులు నిర్వాహకులను ఇదేమిటని ప్రశ్నించే ప్రయత్నం చేయగా, ఐకెపి నిర్వాహకులు శ్రీలక్ష్మి, సునీత లు " అన్నా మనం మాట్లాడుకుందాం మా పొట్ట మీద కొట్టకండి అని ప్రాధేయపడీ" మోసం చేసిన విషయాన్నీ పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని రైతుల మల్లయ్య రమేష్ ను తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావించకుండా ఉంటే 20 వేల రూపాయలను ఇస్తామని బేరం కుదుర్చుకునే ప్రయత్నం చేయగా, తిరస్కరించిన రైతులు ఐకేపీ కేంద్రంలో ఆందోళనకు దిగారు. దీంతో చేసేదేమీ లేక సదరు ఐకెపి నిర్వాహకులు ఏపీఎం స్వరూపరానికి విషయం తెలియజేయగా సంఘటన చేరుకున్న ఆమె రైతులా ఆందోళనలకు గల కారణాలు తెలుసుకొని రైతులను శాంతిపే ప్రయత్నం చేయగా విఫలం కావడంతో, ఉన్నతాధికారి డిపిఎం తిరుపతి కీ విషయాన్ని తెలియజేయాగ సంఘటన స్థలానికి చేరుకున్న డిపిఎం తిరుపతికీ తూకంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను రైతులు తూకం వేసి మరి చూపించిన సందరు ఉన్నతాధికారి డిపిఎం తిరుపతి రైతులకు సరైన సమాధానం చెప్పకుండా నిర్వాహకులకు వత్తాసు పలికే ప్రయత్నం చేయగా రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ఆందోళన ఉధృతం చేశారు. పరిస్థితి అదుపు తప్పేలా ఉందని గ్రహించిన సదరు డిపిఎం తిరుపతి అప్పటివరకు ఐకేపీ రికార్డులనే పరిశీలించ కుండా కాలయాపన చేస్తు మెల్లిగా అక్కడినుండి జారుకులేని ప్రయత్నం చేశారు. క్వింటాలకు మూడు కిలోలకు పైగా వేయింగ్ మిషన్ మానిటరింగ్ చేసి రైతులను దగా చేశారని ఆక్రోసం వెలగక్కుతూ కారులో అక్కడి నుండి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న డిపిఎం తిరుపతి కారును అడ్డగించి సమస్యను పరిష్కారం చూపందే ఇక్కడి నుండి వెళ్ళనీయమని కారు కు అడ్డుగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 36 లారీలు ఈ ఐకెపి సెంటర్ నుండి మిల్లులకు వరి ధాన్యాన్ని చేరవేయగా, ఐకెపి ప్రారంభించిన నాటి నుండే తూకంలో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేశారని దుయ్యబడ్డారు. అప్పటివరకు రైతులకు మాటలతో నచ్చనిపోవడం చూసిన డీపీఎం తిరుపతి రైతుల ఆక్రోసంతో రికార్డుల పరిశీలనకు ఐకెపి నిర్వాహకులకు ప్రశ్నించారు. కాగా ఐకెపి సెంటర్ నుండి వరి ధాన్య బస్తాల లోడుతో మిల్లులకు వెళ్లిన లారీలకు సంబంధించిన బేబీలు ఏ ఒక్కటి సైతం ఐకెపి నిర్వాహకుల దగ్గర లేదన్న విషయం బయటపడింది. దీంతో ఒక్కసారిగా కోపద్రిక్కులు అయిన రైతులు ఉద్దేశపూర్వకంగానే కింది స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు ఈ అక్రమ వేయింగ్ మిషన్ తూకం లో పాలుపంచుకున్నారని అనుమానాలను వ్యక్తం చేశారు. వెంటనే సదరు మిల్లుల నుండి బేబీలులను తెప్పించి ఐకెపి రికార్డులతో పోల్చి విచారణ చేయాలని పట్టుబట్టారు. 30 నిమిషాలలో సామాజిక మాధ్యమం ద్వారా వేయింగ్ రిపోర్టు లను తెప్పిస్తారని మాట ఇచ్చిన డిపిఎం తిరుపతి, నాలుగు గంటలకు పైగా వేయింగ్ రిపోర్టర్ తెప్పించాలేకపోయారు. సాయంత్రం 6:00 దాటిన రైతులు ఆందోళన విరమించలేదు. సమస్యను పరిష్కారం అయ్యేవరకు డీపీఎం తిరుపతిని, ఏపీఎం స్వరూప రాణి నీ ఐకెపి సెంటర్ లోనే నిలువరించారు. బరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభమైన నాటి నుండి మిల్లులకు చేరవేసిన 7 వేల 8 వందల క్వింటాళ్ల వరి ధాన్యానికీ, తూకంలో మోసం చేసిన మూడు కిలోల చొప్పున డబ్బులను రైతులకు చెల్లించాలని రైతులు ఆందోళన చేశారు.

**- రైతులకు సహకరించని రైస్ మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలి**

**- ఐకెపి నిర్వాహన పని తీరుపై అసహనం**

**- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్**

రామగిరి మండలంలోని నాగపల్లి గ్రామంలోనీ వరి ధాన్య కొనుగోలు ఐకేపీ కేంద్రంలో తూకంలో జరిగిన అవకతవకలపై రైతులతో ఆయన మాట్లాడారు. గ్రామంలో ఏర్పటు చేసిన ఐకెపి కేంద్రంలో ఏర్పాటుచేసిన వేయింగ్ మిషన్ లో తూకం చేసిన వరి ధాన్యం బస్తా 41 కిలోలు గాను, రత్నాపూర్ నుండి తెచ్చిన మరొక వేయింగ్ మిషన్ లో 42.550కిలోలు గాను చూపించడం పట్ల నిర్వాహకుల పని తిరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. క్వింటాల్కు మూడు కిలోల చొప్పున తక్కువ చూపించిన వేయింగ్ మిషన్ నీ ఐకెపి సెంటర్లో ఏర్పాటు చేయడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్ నుండి మిల్లులకు వరి దాన్యంతో లోడ్ తో వెళ్లిన లారీల వే బిల్లులను ఇవ్వడానికి మిల్లర్లు రైతులకు సహకరించకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రైతులకు జరిగిన ఈ అన్యాయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సదరు మిల్లార్లతో నాగేపల్లి గ్రామా ఐకెపి కేంద్రానికి సంబంధించిన వే బిల్లులను ఇప్పించి, ఐకెపి రికార్డులతో పోల్చి విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామనీ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఈ ఐకెపి కేంద్రం నుండి 36 లారీల వరి ధాన్యం మిల్లులకు చేరవేశాయని, విచారణ జరిగిన అనంతరం అవకతవకలు బయటపడితే, దోషులను ఎట్టి పరిస్థితులను ఉపేక్షించేది లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని సంశయనం పాటించాలని కోరారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపు, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎల్ల రామ్మూర్తి నాయకులు తీగల సదయ్య, రోడ్డ కుమార్, మొగిలి ఉన్నారు.




## అవిసె గింజలతో ఆరోగ్యమే కాదు..
## ఇలా వాడితే మెరిసే అందం మీ సొంతం!



మన శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలు అవిసె గింజల్లో ఉన్నాయి. కొలెస్ట్రాల్, డయాబెటిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు, ప్రతిరోజూ అవిసె గింజలతో చేసిన ఆహారాన్ని తినడం వల్ల వాటిని అదుపులో ఉంచుకోవచ్చు. మన శరీరానికి ఎంతో అత్యవసరమైన ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు అవిసె గింజల్లో ఉంటాయి. ఇవి పిల్లలకు, పెద్దలకు, గర్భిణులకు చాలా అవసరం. అవిసె గింజలతో చేసుకుంటే రోజుకో లడ్డును తినవచ్చు. ఇది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఫేస్ ప్యాక్: ఒక టీస్పూన్ అవిసె గింజలను కప్పు నీటిలో వేసి అరగంట పాటు నానబెట్టాలి. తర్వాత చిన్న మంటమీద నీరంతా జెల్‌గా మారేవరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత జెల్‌ను ముఖానికి పట్టించాలి. కాసేపటి తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. రోజుకు ఒకసారి ఈ ప్యాక్ వేసుకుంటే చర్మంపై ఉన్న వాపు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. రోజ్ వాటర్‌తో: అవిసెలను నీళ్లలో నానబెట్టి మిక్సీలో వేసి పేస్టులా చేసుకోవాలి. ఆ పేస్టులో రోజ్ వాటర్ కలిపి ముఖానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల అవిసె గింజల్లో ఉన్న పోషకాలు చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. స్క్రబ్ గా ఉపయోగపడుతుంది: చర్మంలో ఉండే మృత కణాలను తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచడానికి అవిసె గింజల పొడి మంచి స్క్రబ్‌గా ఉపయోగపడుతుంది. ఇందుకోసం ఒక కప్పులో అవిసె గింజల పొడి, ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకుని పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి. ఇలా చేస్తే చర్మం తాజాగా మారుతుంది. జుట్టు ఆరోగ్యానికీ: ఒక టీస్పూన్ అవిసె గింజల పొడిని చిన్న గిన్నెలో వేసి, ఒక గుడ్డును కొట్టి ఆ పొడిలో వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి, జుట్టుకు రాసుకుని అరగంట తర్వాత స్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు మెరుస్తుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

## షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచే దివ్యాస్త్రాలు..
## ఈ 5 జాగ్రత్తలు తప్పనిసరి!






డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఏడాది పొడవునా బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవడం సవాలుతో కూడుకున్న విషయం. ముఖ్యంగా వేసవిలో షుగర్ లెవెల్స్‌ను తగ్గించుకోవడం అంత సులువు కాదు. అందుకే డయాబెటిక్ రోగులందరికీ వేసవి కష్టకాలంతో సమానం. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వేసవిలో మీ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. వోక్‌హార్డ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ మీరా.. డయాబెటిక్ రోగులను వేసవి ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. సాధారణంగా అధిక వేడి వల్ల అలసట, డీహైడ్రేషన్ వంటి కారణాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడం కష్టతరం అవుతుంది. అందుకే మధుమేహం ఉన్నవారు వేసవిలో మరింత జాగ్రత్తగా ఉంగాలి. ఎందుకంటే మధుమేహం ఉన్నవారు తమ శరీరంలోని నీటిని త్వరగా కోల్పోతారు. దీంతో సులభంగా నిర్జలీకరణానికి గురవుతారు. పైగా తక్కువ నీరు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీంతో రక్తనాళాలు, నరాల దెబ్బతినడం వంటి కొన్ని మధుమేహం సమస్యలు స్వేద గ్రంధులపై ప్రభావం చూపుతాయి. పైగా శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. ఇది హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్‌కు కారణమవుతుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోతాయి. అందుకే వేసవిలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ కింది జాగ్రత్తలు తీసుకుంటే హాయిగా ఉండొచ్చు. ఔ వేసవిలో మధుమేహాన్ని నియంత్రించడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు వీలైనంత హైడ్రేటెడ్‌గా ఉండాలి వేసవి కాలంలో అధిక వేడికారణంగా చెమట ద్వారా ఎక్కువ నీటిని కోల్పోతారు. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. నిర్జలీకరణం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది. అందుకే ఈ కాలంలో నీరు ఎక్కువగా తాగాలి. తద్వారా డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. కానీ చక్కెర కలిపిన తీపి పానీయాలకు దూరంగా ఉండాలి. ఆల్కహాల్ కెఫిన్ వద్దు ఆల్కహాల్, కెఫిన్ ఆధారిత పానీయాలు నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఎందుకంటే ఇవి అధిక మూత్రవిసర్జనకు కారణం అవుతాయి. ఈ పానీయాలు శరీరంలో నీటిని కోల్పోవడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తాయి. కాబట్టి అలాంటి డ్రింక్స్ తీసుకోవడం తగ్గించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలి వేసవిలో రక్తంలో చక్కెర స్థాయిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలి. వేడి వాతావరణంలో హృదయ స్పందన రేటు పెరిగి, అధిక చెమటలు పట్టవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఇన్సులిన్ మోతాదును మార్చుకోవాలి. ఇన్సులిన్ మోతాదును మార్చాలనుకుంటే వైద్యుడిని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. శారీరకంగా చురుకుగా ఉండాలి శారీరకంగా చురుకుగా ఉండటం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఈ కాలంలో యాక్టివ్‌గా ఉండటానికి ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయాలి. ఇలాంటి చిన్నపాటి వ్యాయామాలు చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలో హెచ్చుతగ్గులు వస్తాయి. అందుకే వ్యాయామాలు చేసే ముందు, పూర్తి చేసిన తర్వాత దాన్ని పరీక్షించుకోవాలి. ఎండలో బయటకు వెళ్లకపోవడం బెటర్ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి వేసవి ఎండల నుంచి మిమ్మల్ని మీరు వీలైనంత ఎక్కువగా రక్షించుకోవాలి. వడదెబ్బ శరీరాన్ని ఒత్తిడికి గురి చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఒకవేళ తప్పనిసరైతే చర్మానికి సన్ స్క్రీన్ రాసుకోవడంతోపాటు వడదెబ్బను నివారించడానికి టోపీ, సన్ గ్లాసెస్, గొడుగుతో బయటకు వెళ్లాలి. అలాగే, శరీరంలోని బహిర్గత భాగాలను కవర్ చేసేలా చూసుకోవాలి.

# 30 ఏళ్ల వయస్సులో స్లిమ్‌గా మారాలంటే ఈ 6అలవాట్లను అలవర్చుకోండి.. ఇక మీకు తిరుగుండదంతే..



ప్రస్తుత కాలంలో అధిక బరువు సమస్య చాలామందిని వెంటాడుతోంది. అయితే, బరువు తగ్గించే ప్రయాణాన్ని ఏ వయసులోనైనా ప్రారంభించవచ్చనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, బరువు తగ్గే ప్రయాణంలో శరీర సామర్థ్యం కూడా మారుతుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల, వయస్సు ప్రకారం బరువు తగ్గించే ప్రణాళికను రూపొందించడం చాలా ముఖ్యమంటున్నారు ఆరోగ్య నిపుణులు.. 30 సంవత్సరాల వయస్సులో చాలా మంది ప్రజలు ఊబకాయాన్ని కలిగి ఉంటారు. మీరు కూడా ఇందులో ఒకరిగా ఉన్నట్లయితే, జిమ్‌లో చేరే ముందు, ఖచ్చితంగా ఇక్కడ పేర్కొన్న చిట్కాలను అనుసరించండి. ఎందుకంటే ఇది శరీరాన్ని కొవ్వు రహితంగా మార్చడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సాధారణంగా చాలా మంది దీనిని విస్మరిస్తారు.. జిమ్‌కి వెళ్లిన తర్వాత కూడా అలాంటివారు చాలా కాలం పాటు కొవ్వుతో ఇబ్బంది పడుతున్నారు. ఒత్తిడి లేకుండా ఉండటం: 30 ఏళ్ల వయసులో టెన్షన్‌కు లోటు ఉండదు.. కానీ ఒత్తిడి మీ బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మదిస్తుందని అర్థం చేసుకోవడం ముఖ్యం.. తక్కువ కేలరీలు తీసుకోవడం, తీవ్రంగా వ్యాయామం చేయడం ద్వారా మీరు ఎంత ప్రయత్నించినా బరువు తగ్గరు.. ఈ క్రమంలో తరచూ ఒత్తిడికి గురైతే, బరువు తగ్గడం కూడా కష్టమవుతుంది.. నిద్రకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి: చాలా మంది నిద్రకు ప్రాధాన్యత ఇవ్వరు. అలాంటి వారిలో నిద్రించడానికి లేదా లేవడానికి ఎటువంటి నిర్ణీత సమయం ఉండదు. అంతేకాకుండా 6-7 గంటలు తగినంత నిద్రపోతున్నారా లేదా అనే దానిపై శ్రద్ధ చూపరు. నిద్రలేమి ఊబకాయంతో సహా అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు తగినంత సేపు నిద్రపోవడం చాలా ముఖ్యం.. చక్కెర, డైట్ సోడా, ఆల్కహాల్‌కు దూరంగా ఉండండి: 30 సంవత్సరాల వయస్సులో చాలా మంది ప్రజలు చక్కెర, డైట్ సోడా, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ప్రారంభిస్తారు. అటువంటి పరిస్థితిలో, బరువు తగ్గడం చాలా కష్టం అవుతుంది. ఎందుకంటే ఇవన్నీ శరీరంలో కొవ్వును పెంచడానికి పని చేస్తాయి. డైట్ సోడాను క్యాలరీ ఫ్రీ డ్రింక్ అని పిలిచినప్పటికీ, దానికి జోడించిన కృత్రిమ స్వీటెనర్ ఆరోగ్యానికి హానికరం.. జంక్ ఫుడ్స్ కాకుండా ఇంటి ఆహారాన్ని తినండి: జంక్ ఫుడ్స్ తినే వారికి ఊబకాయం అనేది అతిపెద్ద సమస్యగా మారుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు స్థూలకాయాన్ని వదిలించుకోవాలనుకుంటే ముందుగా మీ ఆహారం నుండి జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ పూర్తిగా తొలగించండి. బదులుగా ఇంటి ఆహారాన్ని తినండి. మీకు మీరే వంట చేసుకుంటే ఈ ప్రక్రియ మీకు చికిత్స లాగా కూడా ఉంటుంది. వేగంగా తినడం, ఆకలితో ఉండటం లాంటివి చేయకండి: బరువు తగ్గడంలో ఉపవాస ప్రణాళిక ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ ఇది ఆకలికి పూర్తిగా భిన్నమైనది. ఎందుకంటే ఇందులో మీరు ఆహారాన్ని పూర్తిగా వదులుకోవాల్సిన అవసరం లేదు. బదులుగా, ఇందులో మీరు ఆహారం, నాణ్యత, పరిమాణంపై శ్రద్ధ వహించాలి. మీకు ఆకలిగా అనిపించినప్పుడు మాత్రమే మీరు ఆహారం తినేలా చూసుకోవాలి.. మీ కడుపుని ఎప్పుడూ ఖాళీగా ఉంచకండి.. వేగంగా కూడా తినకండి.. ప్రొటీన్: బరువు తగ్గడానికి ప్రతి భోజనంలో ప్రోటీన్‌ను చేర్చుకోండి.. ఇది జీవక్రియను పెంచుతుంది. ఇంకా కేలరీలను బర్న్ చేయడానికి అవసరం. కండరాలు, ఎముకలను నిర్మించడంలో ప్రోటీన్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# టీబీ రోగుల్లో కనిపించని దగ్గు లక్షణం.. ఆందోళ చెందుతోన్న వైద్య నిపుణులు! ఎందుకంటే..

భారత్‌తోసహా ప్రపంచవ్యాప్తంగా ప్రతీయేట క్షయవ్యాధి కేసులు గణనీయంగా నమోదవుతున్నాయి. మైకోబాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వస్తుంది. వ్యాధి చాలా సందర్భాలలో ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే కొంతమందికి కిడ్నీ, మెదడు, వెన్నెముకలో కూడా వ్యాధి వస్తుంది. అత్యంత సాధారణ లక్షణం నిరంతర దగ్గు. అందుకే మూడు వారాల పాటు దగ్గు ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు కూడా సూచిస్తుంటారు. అయితే దగ్గు రాకపోయినా ఒక వ్యక్తి టీబీ బారిన పడతాడా? అనే సందేహం మీకు కలిగి ఉంటుంది. దీని గురించి వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. చాలా మంది టీబీ రోగుల్లో దగ్గు వంటి లక్షణాలు కనిపించవని తాజా పరిశోధనలో వెల్లడైంది. ది లాన్సెట్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. ఆసియాలో తో బాధపడుతున్న వారిలో 80 శాతం మందిలో దగ్గు లక్షణాలు లేవని పేర్కొంది. శాస్త్రవేత్తల బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే టిబి రోగులలో నిరంతర దగ్గు వంటి లక్షణాలు చాలా అరుదుగా కనిపిస్తాయట నిజానికి, టీబీ రోగుల్లో దగ్గు లక్షణాలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశం అని పరిశోధకులు అంటున్నారు. దగ్గు వంటి ప్రధాన లక్షణాలు రోగులలో ఎందుకు కనిపించవు అనే విషయంపై పరిశోధకులు మరింత కృషి చేయాలని నిపుణులు అంటున్నారు. లేడీ హార్డింజ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగంలో హెచ్‌ఓడి ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌హెచ్ ఘోటేకర్ మాట్లాడుతూ.. టీబీ రోగులలో నిరంతర దగ్గు చాలా ముఖ్యమైన లక్షణం. ఇక వేళ రోగిలో దగ్గు కనిపించకపోతే టీబీ వ్యాధిని సకాలంలో గుర్తించడంలో బాధితులు విఫలం అవుతారు. బాధితుల్లో దగ్గు లక్షణాలు కనిపించకపోవడం అనే విషయంపై పరిశోధకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ లక్షణాలు కనిపించకపోతే టీబీని గుర్తించడంలో మరింత జాప్యం జరుగుతుంది.



దీనివల్ల వ్యాధి తీవ్రత పెరుగుతూనే ఉంటుంది. ఫలితంగా ఇతర అవయవాలకు కూడా టీబీ వ్యాపించే ప్రమాదం ఉంది. ఇది మరణానికి దారి తీసే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితుల్లో ఇతర లక్షణాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం చాలా అవసరం. దగ్గు కాకుండా టీబీ వ్యాధిగ్రస్తుల్లో కనిపించే ఇతర ఈ లక్షణాలు ఏవంటే.. టీబీ ప్రధాన లక్షణాలు ఏవంటే.. బరువు వేగంగా తగ్గిపోవడం, రాత్రి వేళల్లో చెమటలు, ఎప్పుడూ అలసిపోతూ ఉండటం, ఛాతి నొప్పి శ్లేష్మం, రక్తంతో దగ్గు

## క్యాన్సర్ నుంచి కోలుకున్న తర్వాత మళ్లీ మళ్లీ ఎందుకు తిరగబెడుతోంది..? దీనిని అడ్డుకోలేమా..

క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. ఈ వ్యాధి శరీరాన్ని గుల్ల చేస్తుంది. చికిత్స కూడా అదే స్థాయిలో తీవ్ర వేధనకు గురి చేస్తుంది. అయితే రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్.. వంటి సందర్భాల్లో చికిత్స విజయవంతంగా పూర్తైన తర్వాత.. పూర్తిగా కోలుకుంటారు. కానీ 25 ఏళ్లు, 30 ఏళ్ల తర్వాత మళ్లీ క్యాన్సర్ బయటపడుతుంది. ఇలాంటి వారి జీవితాల్లో క్యాన్సర్ మరోసారి విధ్వంసం సృష్టించింది. దీంతో క్యాన్సర్ చికిత్స తర్వాత, ఈ వ్యాధి మళ్లీ మళ్లీ ఎందుకు పునరావృతమవుతుంది? అనే ప్రశ్న ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది. అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా, గత కొన్ని దశాబ్దాలుగా క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గతంతో పోల్చితే ఈ వ్యాధి గురించి ప్రజలు ప్రస్తుతం మరింత అవగాహనతో ఉన్నారు. అందువల్ల సకాలంలో రెగ్యులర్ చెకప్‌ల కారణంగా ఎక్కువ కేసులు గుర్తించి చికిత్స తీసుకుంటున్నారు. చాలా మంది క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించ గలుగుతున్నారు. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రజలు క్యాన్సర్ నుంచి విముక్తి పొందుతున్నారు. అయితే ఒకసారి క్యాన్సర్ నయమైన తర్వాత, అది ఇతర అవయవాలలో అభివృద్ధి చెందడం లేదంటే అదే భాగంలో తిరిగి విజృంభించడం వంటివి ఎందుకు జరుగుతాయో.. అందుకు కారణం ఏమోటో ఇక్కడ తెలుసుకుందాం.. నిపుణులు ఏమంటారు? క్యాన్సర్ వెనుక కారణం కణాల అనియంత్రిత పెరుగుదల. దీని వెనుక మన అనారోగ్య జీవనశైలి, అధిక ధూమపానం, ఇతర కారణాలు ఉన్నాయి. కానీ చాలా సందర్భాలలో క్యాన్సర్ నయమైతే, అది శరీరంలోని ఇతర భాగాలలో మళ్లీ సంభవిస్తుందని డాక్టర్ అజయ్ కుమార్ చెబుతున్నారు. క్యాన్సర్ మళ్లీ ఎందుకు వస్తుంది? క్యాన్సర్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యాధి. ఇది చాలా సందర్భాలలో నయమైన తర్వాత మళ్లీ వస్తుంది. నేడు, క్యాన్సర్ చికిత్సకు అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవి క్యాన్సర్‌ను నయం చేస్తాయి. అయితే క్యాన్సర్ పునరావృతానికి మాత్రం అనేక కారణాలు కారణమవుతాయి. పునరావృతమయ్యే క్యాన్సర్ వెనుక ఉన్న అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం. ఒకసారి నయమైన తర్వాత రోగి మళ్లీ తన పాత అనారోగ్య అలవాట్లను అనుసరించడం ప్రారంభిస్తే క్యాన్సర్ పునరావృతమయ్యే ప్రమాదం పెరుగుతుంది. అధిక ధూమపానం, పొగాకు వినియోగం కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. క్యాన్సర్ నయమైన తర్వాత, మళ్లీ వీటిని తీసుకునే వారికి మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అనేక సందర్భాల్లో, కుటుంబ చరిత్ర కూడా క్యాన్సర్ పునరావృతానికి కారణం అవుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలు మిగిలి ఉండటం వల్ల మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు చికిత్స చేసినప్పటికీ కొన్ని క్యాన్సర్ కణాలు శరీరంలో చురుకుగా ఉండి మళ్లీ క్యాన్సర్‌గా మారుతాయి. ఈ కణాలు శరీరంలోని ఇతర భాగాలలో కూడా అభివృద్ధి చెంది క్యాన్సర్‌కు కారణం అవుతాయి. మహిళల్లో చిన్న వయసులోనే గర్భనిరోధక మాత్రలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. నేటి కల్తీ యుగంలో, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అనేక అంశాలు ఉన్నాయి. క్యాన్సర్‌ను గుర్తించడానికి స్కాన్ చేసుకోవాలి. క్యాన్సర్ నయమైన తర్వాత, వైద్యులు మొత్తం శరీరాన్ని స్కాన్ చేయకపోతే మళ్లీ క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉండే ప్రమాదం ఉంది.



## ఈ గింజలను ఇలా తింటే పొట్ట తగ్గడం ఖాయం..! బరువు తగ్గి, ఎముకలు బలంగా ఉంటాయ్..!



బరువు తగ్గడానికి చియా గింజల నీరు: బరువు తగ్గడానికి చియా గింజల నీటిని తీసుకోవచ్చు. దీని కోసం ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే పరగడుపున దీన్ని సేవించండి. ఈ నీటిని రోజూ తీసుకోవడం వల్ల చాలా వరకు బరువు తగ్గవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ స్మూతీ: బరువు తగ్గడానికి చియా విత్తనాలను స్మూతీస్‌లో ఉపయోగించవచ్చు. దీని కోసం మీకు ఇష్టమైన పండ్లు, పెరుగును వేసి కలపాలి. తర్వాత ఒక చెంచా నానబెట్టిన చియా గింజలను వేసి అన్ని మిక్స్ చేయండి. దీన్ని అల్పాహారంగా తీసుకోవచ్చు. సలాడ్‌లో చియా విత్తనాలను ఉపయోగించండి : బరువు తగ్గడానికి, చియా గింజలను సలాడ్‌లో కలిపి తినవచ్చు. ఇది మీ కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని కోసం, మీరు సలాడ్లో 1-2 స్పూన్ల చియా విత్తనాలను తినవచ్చు. కావాలనుకుంటే నిమ్మరసం, నల్ల మిరియాలు కూడా చల్లుకోవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్: బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్ ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని సిద్ధం చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను రాత్రంతా పాలలో నానబెట్టండి. ఇందులో పండ్లు, డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి ఉదయాన్నే తీసుకుంటే తినడానికి రుచికరంగా ఉంటుంది మరియు బరువు కూడా తగ్గుతుంది. ఓట్స్, చియా విత్తనాలు: మీరు అల్పాహారంగా ఓట్స్ తింటే, మీరు చియా విత్తనాలను కూడా అందులో కలుపుకోవచ్చు. ఓట్స్‌లో చియా గింజలను వేసుకోవటం వల్ల మీ అల్పాహారం మరింత పోషకమైనదిగా మారుతుంది. ఇదిశరీరంలోని అదనపు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.

## అధిక రక్తపోటును ఇలా కూడా గుర్తించవచ్చు..

కానీ పరీక్షల చేయించుకున్న తర్వాత గానీ చాలా మందికి శరీరంలో అధిక రక్తపోటు ఉన్నట్లు అర్థమవుతుంది. నిజానికి మైకము, భయము, చెమట, నిద్రలేమి అధిక రక్తపోటు వంటి ప్రారంభ లక్షణాలు ద్వారా అధిక రక్తపోటును గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. కానీ ఈ లక్షణాలు చాలా సాధారణం. వీటి ద్వారా మాత్రమే అధిక రక్తపోటుతో బాధపడుతున్నారా లేదా అని నిర్ధారించడం సాధ్యం కాదు. 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' ప్రకారం.. కళ్లు ఎరుపు రంగులోకి మారడం, కనుగుడ్డుపై ఎర్రటి రక్తపు ఛాయలు కనిపించడాన్ని సబ్‌కంజంక్టివల్ హెమరేజ్ అని పిలుస్తారు. ఇది అధిక రక్తపోటు హెచ్చరిక సంకేతంగా పరిగణిస్తారు. సకాలంలో చికిత్స తీసుకోకపోతే అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. డయాబెటిక్ రోగుల కంటి రంగు కూడా కొన్నిసార్లు ఎరుపు రంగులో ఉంటుంది. ఇవే లక్షణాలు అధిక రక్తపోటు ఉన్న రోగులలో కూడా కనిపిస్తాయి. ఫలితంగా, ఇది రెండు వ్యాధుల సాధారణ లక్షణంగా పరిగణిస్తుంటారు. ముఖం ఎర్రబడటం, ఎరుపు కళ్ళు అధిక రక్తపోటు ప్రారంభ సంకేతాలు. ముఖంలోని రక్తనాళాలు పల్చగా మారినప్పుడు ముఖం ఎర్రబారడం జరుగుతుంది. కాబట్టి మీరు ఈ విషయాలన్నీ గమనించినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఈ రెండు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు తప్పదు.. ఆ మార్పులను తేలికగా తీసుకోవద్దు!



క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధి. అయితే, చికిత్సలు, మందులతో క్యాన్సర్ ఆటకట్టించొచ్చు. కానీ చికిత్స ఆలస్యమైతే రోగిని రక్షించడం కష్టం. అంతేకాకుండా క్యాన్సర్ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది అందువల్లనే క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా నేటికీ పరిగణిస్తుంటారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు, మందులు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ చికిత్స ఆలస్యమైతే, రోగిని రక్షించడం కష్టం. ముఖ్యంగా శరీరంలో మూడు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలోని ఏ భాగంలోనైనా క్యాన్సర్ రావచ్చు. జన్యుపరమైన కారకాలు, విటమిన్లు, ఖనిజాల లోపం వల్ల కూడా క్యాన్సర్ వస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ సిని ఆస్కార్బిక్ ఆమ్లం అని కూడా పిలుస్తారు. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో పాటు విటమిన్ 'సి' కొల్లాజెన్ సంశ్లేషణ, గాయాల నయం, వ్యాధుల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ లోపం వల్ల అన్నవాహిక, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది.రోగనిరోధక శక్తిని పెంచడానికి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్-సి అధికంగా ఉండే ఆహారాలు (పాలు, పాల ఉత్పత్తులు, నిమ్మకాయలు, టమోటాలు, క్యారెట్లు, చింతపండు మొదలైన సిట్రస్ పండ్లు) తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. విటమిన్ సితోపాటు విటమిన్ ఎ కూడా క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటుంది. ఇది కంటి చూపుతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జన్యు నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ లోపం ఊపిరితిత్తులు, అన్నవాహిక, కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యారెట్, గుమ్మడికాయ, పండిన బొప్పాయి, పాలకూర, నెయ్యి, వెన్న, కొవ్వు చేపలు, మాంసం, గుడ్లు వంటి వివిధ కూరగాయలలో విటమిన్ ఎ అధిక స్థాయిలో ఉంటుంది. కాబట్టి ఈ ఆహారాలను డైట్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు విటమిన్ డి ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సాధారణంగా విటమిన్ ఎ సూర్యకాంతి నుండి లభిస్తుంది. విటమిన్ డి లోపం వల్ల రొమ్ము, ప్రోస్టేట్, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ విటమిన్ లోపాన్ని భర్తీ చేయడానికి సూర్యరశ్మి తగిలేలా ఉండాలి. గుడ్డు సొనలు, సముద్రపు చేపలు, పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవాలి.

## ఇప్పటి మీరు ప్లాస్టిక్ బాటిళ్లలోనే నీళ్లు తాగుతున్నారా..? మీ ఆరోగ్యం అంతే సంగతి.. తస్మాత్ జాగ్రత్త..



క్యాన్సర్ వచ్చే ప్రమాదం: ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల శరీరం దానిలోని రసాయనాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వస్తుంది. దీని కారణంగా మన శరీరం అనేక వ్యాధులకు రిజర్వాయర్‌గా మారుతుంది. ప్లాస్టిక్‌లోని సీసం, కాడ్మియం, మెర్క్యురీ వంటి రసాయనాలు శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి విడుదలయ్యే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రోజుల తరబడి ప్లాస్టిక్ బాటిల్స్ లో నీరు తాగుతూ ఉంటే మనిషిలోని రోగనిరోధక శక్తి సన్నగిల్లే ప్రమాదం ఉంది. కాలేయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల థాలేట్స్ అనే రసాయనాలు మన శరీరంలోకి చేరి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అసలే ఇది వేసవి కాలం.. ప్లాస్టిక్ బాటిల్స్ పై ఎండ పడితే అవి మైక్రోప్లాస్టిక్ ను విడుదల చేస్తాయి. ఆ నీరు తాగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. అండాశయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాల వల్ల మహిళల్లో అండాశయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిల్‌కు ఎండ తగిలితే..డయాక్సిన్ లాంటి విషపదార్థాలు నీటిలో కలుస్తాయి. ఆ నీరు తాగడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పొంచివుంది. ప్లాస్టిక్ బాటిల్‌తో ఇన్ని అనార్థలను ఎదుర్కొకక తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా రాగి బాటిల్స్,ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న స్టీల్, మట్టి, వెదురు బాటిల్స్ వంటివి వాడితే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించుకోవాల్సి వస్తే ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్?ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## చెవి నొప్పిని లైట్ తీసుకోకండి.. అది తీవ్రమైన వ్యాధి లక్షణం కావచ్చు



చెవి నొప్పి.. కంటికి కనిపించకుండా మనిషిని ముప్పుతిప్పలు పెట్టే అనారోగ్య సమస్య.. మీరు తరచుగా చెవి నొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..? మెడికల్ షాపులో లభించే ఏదో ఒక డ్రాప్స్ వేసి ఉపశమనం పొందుతున్నారా..? ఇలా చేయటం ప్రమాదం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తరచూగా వచ్చే చెవి నొప్పిని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది చాలా తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చునని చెబుతున్నారు. చెవి నొప్పిని తేలికగా తీసుకుంటే, అది భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని చెబుతున్నారు. చెవి నొప్పిని వదిలించుకోవడానికి ప్రజలు తరచుగా ఆయుర్వేదం లేదా, ఏదొక నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. వాటివల్ల ఈ నొప్పి నయమవ్వచ్చు.. కాకపోవచ్చు. చెవి నొప్పి ఒకటి రెండు రోజులకంటే ఎక్కువ ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు. అలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. చెవి నొప్పి సమస్య ఉన్నప్పుడు నీరు, షాంపూ చెవుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలి. దీని వల్ల కూడా చెవి నొప్పి మరింత తీవ్రమవుతుంది. కాబట్టి స్నానం చేసేటప్పుడు చెవ్వుల్లో కాటన్ పెట్టుకోవడం మంచిది.




## గూస్‌బంప్స్ తెప్పిస్తున్న డాకు మహారాజ్

బాబీ దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా వస్తోన్న ఈ చిత్రంలో బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా 2025 జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. దేగ దేగ దేగ.. అంటూ సాగుతున్న ప్రోమో గూస్ బంప్స్ తెప్పిస్తోంది. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను నకాశ్ అజీజ్ పాడాడు. బాలకృష్ణ గంఢ్రగొడ్డుళ్లు పట్టుకొని సమరంలో ఉన్న లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మేకర్స్ యూఎస్‌ఏ టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న %వఞఖుం ౖతీబర్ జఖ ౖష్రమఫ్తీవ%లో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు.




## గాయపడ్డ జర్నలిస్టుకు మోహన్‌బాబు లేఖ

మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనతో ఆగ్రహించిన జర్నలిస్ట్ సంఘాలు.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనలో గాయపడిన జర్నలిస్ట్‌కు మోహన్‌బాబు ఎట్టకేలకు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బహిరంగ లేఖ విడుదల చేశారు. కుటుంబ వివాదం ఘర్షణకు దారి తీసినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఓ జర్నలిస్ట్ సోదరుడు గాయపడటం తనకు బాధ కలిగించిందని అన్నారు. ఈ ఘటన తర్వాత అనారోగ్యం కారణంగా 48 గంటల పాటు ఆసుపత్రిలో చేరడంతో వెంటనే స్పందించలేకపోయానని వివరణ ఇచ్చారు. ఆ రోజు తన ఇంటిగేటు విగిరిపోయిందని.. దాదాపు 30 నుంచి 50 మంది వ్యక్తులు ఇంట్లోకి చొచ్చుకొచ్చినట్లు వివరించారు. ఆ సమయంలో సహనాన్ని కోల్పోయినట్లు చెప్పారు. పరిస్థితి అదుపు చేసే క్రమంలో జర్నలిస్ట్‌కు గాయమైందని.. ఇది చాలా దురదృష్టకరమన్నారు. అతడికి, ఆయన కుటుంబానికి కలిగిన బాధకు తాను తీవ్రంగా చింతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. గాయపడ్డ జర్నలిస్ట్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా మోహన్‌బాబు కాంక్షించారు.




## పవన్ ఓజీలో జపనీస్, థాయ్ యాకర్టు

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా.. థాయ్‌లాండ్, బ్యాంకాక్‌లో షూటింగ్ లొకేషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ ఆసక్తిక వార్తను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ వారితో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఇంతకీ ఈ క్రేజీ యాక్టర్లు ఓజీలో ఎలాంటి పాత్రల్లో కనిపించ బోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడీ వార్తతో సినిమాపై హైప్ మరింత పెరిగిపోతుంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తుంది. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. మేకర్స్ చాలా కాలం క్రితం లాంచ్ చేసిన ఓజీ .. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు.



## సంక్రాంతికి మీ ఇంటికొస్తున్నాం : విక్టరీ వెంకటేశ్

క్లాస్, మాస్, కామెడీ, ఫ్యామిలీ.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్. తనదైన కామిక్ స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో ఎంటర్‌టైన్ చేసే వెంకీమామ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, మూవీ లవర్స్, ఫాలోవర్లు వెంకీ మామకు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా అనిల్ రావిపూడి టీం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతికి వస్తున్నాం నుంచి మీను సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. మీనాక్షి చౌదరి గురించి ఈ పాట ఉండబోతున్నట్టు ప్రోమో చెబుతోంది. సాంగ్‌లో వెంకీ పోలీసాఫీసర్‌గా సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తూ ఘర్షణ సినిమాను మరోసారి గుర్తుకు తెస్తున్నాడు. ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌కు నెట్టింట సూపర్ రెస్పాన్స్ వస్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.



## కన్నడ నటుడు దర్శన్ బిగ్ రిలీఫ్

### బెయిల్ మంజూరు చేసిన కోర్టు

రేణుకాస్వామి హత్యకేసులో పాపులర్ కన్నడ స్టార్ యాక్టర్ దర్శన్ అతడి స్నేహితురాలు నటి పవిత్రగౌడతోపాటు 16 మందిని అరెస్ట్ చేయగా.. వీరంతా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో దర్శన్‌కు భారీ ఉపశమనం లభించింది. కర్ణాటక హైకోర్టు దర్శన్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూర్ చేసింది. ఈ కేసులో దర్శన్‌తోపాటు పవిత్ర గౌడ సహా ఆరుగురికి బెయిల్ మంజూరు చేసింది. అక్టోబర్ 30న వెన్నెముక సర్జరీ నిమిత్తం దర్శన్‌కు హైకోర్టు ఆరు వారాలపాటు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు ప్రస్తుతం దర్శన్ బెయిల్‌పై బయట ఉన్నాడు. అయితే తాజాగా రెగ్యులర్ బెయిల్ ఇవ్వడంతో భారీ ఊరట లభించినట్టైంది.



## దుస్తులు మార్చుకోవటానికీ టైం ఇవ్వరా..? : అల్లుఅర్జున్

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో చిక్కడపల్లి పోలీసులు సినీ నటుడు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారని తెలిసిందే. అయితే అరెస్ట్ చేసే సమయంలో బన్నీ నివాసం దగ్గర హైడ్రామా కొనసాగింది. పోలీసుల తీరుపై అల్లు అర్జున్ అసహనం వ్యక్తం చేశాడు. పోలీసులు తనను తీసుకెళ్లడంలో అభ్యంతరం లేదన్న అల్లు అర్జున్ ఉన్న పళంగా తమతో రావాలంటే ఎలా..? దుస్తులు మార్చుకునేందుకు అవకాశం కూడా ఇవ్వరా..? అంటూ ప్రశ్నించాడు. దీంతో పోలీసులు అల్లు అర్జున్ బెడ్‌రూం వరకు వెళ్లి డ్రస్ మార్పించి టీ షర్ట్, షార్ట్‌లో పీఎస్‌కు తీసుకెళ్లారు.అల్లు అర్జున్‌తోపాటు తండ్రి అల్లు అరవింద్ కూడా వాహనం ఎక్కాడు. అయితే తండ్రిని వాహనం ఎక్కొద్దంటూ వారించి కిందికి దించేశాడు. ఏం జరిగినా.. మంచైనా చెడైనా అంతా నాదేనంటూ చెప్పాడు. పోలీసుల రాక నేపథ్యంలో బన్నీ సతీమణి స్నేహారెడ్డి కన్నీళ్లు పెట్టుకుంది. దీంతో ఆమెను దగ్గరకు తీసుకొని ధైర్యం చెప్పాడు అల్లు అర్జున్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com